

మీరు సంపాదించేది బాగా జీవించడానికే.. అంతేకానీ..

ఒత్తిడితో మిమ్మల్ని మీరు చంపుకోవడానికి కాదు..

- సద్గురు


REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 117 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (23-10-2022) | పేజీలు : 11


# ఇక యుద్ధమే..!

- ఏ స్థాయి పోరాటానికైనా మేం సిద్ధం!
- ఇక వైసీపీతో బహిరంగ యుద్ధమే
- ఇప్పటి వరకు నా సహనమే మిమ్మల్ని కాపాడింది.
- ప్యాకేజీ స్టార్ అంటే చెప్పుతో కొడతా
- జనసేన శ్రేణులు పోరాటాలకు సిద్ధంగా ఉండండి
- అన్ని కులాలకు రాజకీయమే జనసేన అంతిమ లక్ష్యం
- వైసీపీ కాపు ఎమ్మెల్యేలు కులాన్ని కించపరిస్తే నాలుక కోస్తా
- రంగాన్ని కాపాడుకోలేకపోయారు
- వచ్చే ఎన్నికల్లో జనసేన జెండా ఎగురవేద్దాం
- జనసేన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పవన్ కళ్యాణ్



**మంగళగిరి, (జనస్వరం) :** రాష్ట్రంలో ఈ రోజు నుంచి రాజకీయ ముఖ చిత్రం మారబోతుందని, ఆంధ్రప్రదేశ్‌లో జనసేన జెండా ఎగరడం ఖాయమని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఇప్పటి వరకు పవన్ కళ్యాణ్ మంచితనం, సహనాన్నే చూశారని, ఇక నుంచి యుద్ధమేనని వైసీపీ నాయకులను హెచ్చరించారు. ప్యాకేజీ స్టార్ అని మొరిగే ప్రతి వెధవకి ఒకటే చెబుతున్నాను. ఇక నుంచి ఆ పదం పలికితే చెప్పుతో కొడతానని, చెప్పు చూపించి మరీ వార్నింగ్ ఇచ్చారు. జనసేన పార్టీ కార్యకర్తలతో మంగళవారం పవన్ కళ్యాణ్ మంగళగిరి పార్టీ కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, పీఏసీ సభ్యులు నాగబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఇక మీతో యుద్ధమే.. మీ ఇష్టం ఎలాంటి పోరాటానికైనా నేను సిద్ధం. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను, బాధ్యతలతో యుద్ధం చేస్తాను. సభ్యత, సంస్కారం, మంచి, మర్యాద వైసీపీ నాయకులకు పనిచేయదు. బూతులు తిట్టే ప్రతి వైసీపీ నాయకుడికి ఇదే చెబుతున్నాను ఇక నుంచి నుంచోబెట్టి తోలు తీస్తాను. క్రిమినల్ పాలిటిక్స్, అవకాశవాద రాజకీయాలు మీవి, మాని బలమైన సిద్ధాంతపరమైన రాజకీయాలు, వైసీపీ గూండా నాయకులను ఛాలెంజ్ చేస్తున్నాను.. ఎవరూ వస్తారో రండి. ఏ పద్ధతిలో యుద్ధం చేద్దామో చెప్పండి. నేను కూడా గొడ్డుకారం తిని పెరిగిన వ్యక్తినే. వీధిబడిలో చదువుకున్న సగటు విద్యార్థినే, మీ కన్న దారుణమైన భాష మాట్లాడగలను. పోరాడగలను. మర్యాద నిలబెట్టుకునే వరకే అవకాశం ఇస్తాం. అది తప్పితే చొక్కా పట్టుకొని ఇళ్ల నుంచి బయటకు లాక్కొచ్చి మరి కొడతాం. పార్టీ శ్రేణులు కూడా ప్రభుత్వంతో పోరాటానికి సిద్ధంకండి. వైసీపీ నాయకులతో అవసరమైతే పాలసీల మీద చర్చించండి. వారు ఎలా సమాధానం చెబితే మీరు కూడా అదే విధంగా స్పందించండి. దీనిలో వెనక్కి తగ్గొద్దు. ఎలాంటి పోలీసు కేసులకైనా, దమనకాండలకైనా సిద్ధంగానే ఉన్నం. తేల్చుకుందాం రండి..

– పార్టీ నిధులు ఇవి

స్కార్పియో వాహనం కొంటే ఎక్కడి నుంచి వచ్చింది అంటూ వ్యాఖ్యానాలు చేశారు.

వివరాలు 4 లో ...

## కార్యకర్తల పట్ల ముందు చూపు ఉన్న గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్

- జనసేన పీ.ఏ.సీ. సభ్యులు కొణిదెల నాగబాబు
- అల్లే నాగరాజు కుటుంబానికి రూ.5 లక్షలు ప్రమాద బీమా చెక్కు అందజేత



**హైదరాబాద్, (జనస్వరం) :** పార్టీని భుజాలపై మోసీ కార్యకర్తల పట్ల ముందు చూపు, వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తున్న గొప్ప నాయకుడు, ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ గారు అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు కొణిదెల నాగబాబు స్పష్టం చేశారు. ఇటీవల మరణించిన నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం రంగాపుర్ గ్రామ నివాసి జనసైనికుడు అల్లే నాగరాజు కుటుంబానికి రూ.5 లక్షలు ప్రమాద బీమా చెక్కు రూపంలో నాగబాబు చేతుల మీదుగా అందజేశారు. శుక్రవారం హైదరాబాద్ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాగబాబు మాట్లాడుతూ.. కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకునే పవన్ కళ్యాణ్ పార్టీ సభ్యత్వం తీసుకునే ప్రతీ కార్యకర్తకు రూ.5 లక్షలు ప్రమాద బీమా కల్పించడం ద్వారా ఏదైనా అనుకోని పరిస్థితుల్లో కార్యకర్త మరణించినా, ప్రమాదానికి గురైనా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందే విధంగా చేయూతనిస్తున్నారని అన్నారు. వీర మహిళలు, జన సైనికుల విషయంలో పవన్ కళ్యాణ్ చాలా బాధ్యతతో వ్యవహరిస్తారని.. ఇటీవల విశాఖపట్నంలో వీర మహిళలు, జన సైనికులపై వై.సీ.పీ. అనుసరించిన విధానాన్ని తిప్పి కొట్టిన సంఘటన దానికి నిదర్శనమని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, మేమే శాశ్వతం, మాదీ రాజ్యం అనే ధోరణిలో వై.సి.పి. అక్రమాలు పెట్రేగి పోతున్నాయని, ప్రజా ఆగ్రహాన్ని తట్టుకోవడం వై.సీ.పీ. తరం కాదన్నారు. గుండాయిజం, రౌడీయిజం సంస్కృతిని పెంచి పోషిస్తున్న వై.సి.పి. ని ప్రజలు ఇంటికి పంపే రోజులు అతి దగ్గరలో ఉన్నాయని అన్నారు. వై.సీ.పీ. ఎలాంటి బెదిరింపులకు గురి చేసినా జన సైనికులు, వీర మహిళలు మనో ధైర్యాన్ని కోల్పోవద్దని, పవన్ కళ్యాణ్ ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటారని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర బాధ్యులు నేమూరి శంకర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యకుడు వంగా లక్ష్మణ్, వీర మహిళల విభాగం అధ్యక్షురాలు మండపాక కావ్య జి.హెచ్.ఎం.సి. అధ్యక్ష కార్యదర్శులు రాధరం రాజలింగం, దామోదర్ రెడ్డి, పార్టీ నాయకులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






## టెక్కలి జనసేన కార్యాలయంపై వైసీపీ దాడి అప్రజాస్వామికం

**మంగళగిరి, (జనస్వరం) :** టెక్కలి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంపై వైసీపీకి చెందిన రౌడీ మూకలు దాడికి పాల్పడిన విధానం చూస్తే ఆ పార్టీ నేతల దౌర్జన్యాలు అర్థమవుతాయి. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు ఎంత మాత్రం హర్షణీయం కాదు. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అనుచరులు ఈ దాడికి పాల్పడినట్టు మా పార్టీ నాయకులు తెలియచేశారు. వైసీపీ నాయకులు వీధి రౌడీల్లా ప్రవర్తిస్తూ ఉన్నారంటే వారి అధి నాయకుడు మద్దతు ఉందనే భావించాలి. ఇలాంటి అప్రజాస్వామిక విధానాలను ప్రజాస్వామ్య వాదులంతా ముక్తకంఠంతో ఖండించాలి. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు జనసేన పార్టీ భయపడదు. దాడికి పాల్పడిన వారిపై పోలీసు ఉన్నతాధికారులు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.



# ‘ధనం’బులెన్స్‌లు!

- **రాష్ట్రం నిండా ఇదో మాఫియా**
- **ధరల విషయంలో అంతా రింగ్**
- **రిఫరల్ ఆస్పత్రులకు చేరిస్తే ఒక రేటు.. మృతదేహాలకు అయితే మరొకటి**
- **అంబులెన్స్ లకు అనుమతులు ఇష్టారాజ్యం**

**కట్టడి చేయలేకపోతున్న ప్రభుత్వం**

మొన్న జెసవ... నేడు బసవయ్య... రాష్ట్రంలో ప్రైవేటు అంబులెన్స్ దందాకు ఒకరు... అంబులెన్స్ లేని దుస్థితికి మరొకరు నిర్జీవ సాక్ష్యాలు. అన్నమయ్య జిల్లా, చిట్వేలుకు చెందిన 11 ఏళ్ల జెసవ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ తిరుపతి రుయా ఆస్పత్రిలో మృతి చెందితే అంబులెన్స్ మాఫియా ఏకమై కనీసం బాలుడి మృతదేహాన్ని తీసుకెళ్లనీయలేదు... దీంతో తండ్రే ద్విచక్ర వాహనంపై నిర్జీవమైన కొడుకు దేహాన్ని ఇంటికి తీసుకెళ్లాడు. ఆ సంఘటన మర్చిపోకముందే చిత్తూరు జిల్లా, కేవీబీ పురంలో పాముకాటుకు గురై మృతి చెందిన 9 ఏళ్ల బాలుడు బసవయ్య మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లేందుకు కనీస వాహనాలు లేక తండ్రే కొడుకు మృతదేహాన్ని బైకు మీద తరలించిన సంఘటన కన్నీరు తెప్పిస్తోంది. మానవత్వపు ఛాయలను ప్రశ్నిస్తోంది. ప్రభుత్వ దవాఖానాల నుంచి మృతదేహాలను తరలించడానికి అలాగే రిఫరల్ ఆస్పత్రులకు క్షతగాత్రులను తీసుకెళ్లడానికి రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రైవేటు అంబులెన్స్ మాఫియా నడుస్తోంది. అవసరం అయిన అంబులెన్స్‌లు ఏ ప్రభుత్వ ఆస్పత్రి వద్ద లేకపోవడంతో ప్రైవేటు అంబులెన్స్ లే దిక్కవుతున్నాయి. దీంతో అదో పెద్ద మాఫియా తరహాగా మారిపోయింది. పేదల రక్తాన్ని తాగే భూతంలా తయారైంది.

– ఇటీవల జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో నెల్లూరు జిల్లా, కోట మండలం తిమ్మనాయుడు ప్రాంతానికి చెందిన యువకుడు మృతి చెందాడు. గూడూరు ప్రభుత్వ ఆస్పత్రికి పోస్ట్ మార్టమ్ కోసం శవాన్ని తీసుకొచ్చారు. తర్వాత మృతదేహాన్ని ఇంటికి తరలించేందుకు ప్రైవేట్ అంబులెన్స్ ని మాట్లాడారు. 17 కిలోమీటర్ల దూరానికి అంబులెన్స్ డ్రైవర్ రూ.4 వేలు డిమాండు చేశాడు. తాము అంత ఇవ్వలేమని చెప్పినా... ఫలితం లేకపోయింది. కాసేపు వేచి చూసి, మిగిలిన అంబులెన్స్ లను మాట్లాడినా ఎవరూ ముందుకు రాలేదు. అంతా ఓ ముఠా కావడంతో ఎవరూ ముందుకు రాలేదు.

– ఇటీవల ధర్మాజీగూడెం వద్ద రోడ్డు ప్రమాదం జరగడంతో ఏలూరు ప్రభుత్వాసుపత్రికి క్షతగాత్రులను తీసుకొచ్చారు. అయితే పరిస్థితి విషమంగా ఉండటంతో

## ఎడిటోరియల్

విజయవాడకు వారిని తరలించాలని వైద్యులు చెప్పడంతో ప్రైవేటు అంబులెన్సుల వద్దకు పరుగెత్తారు. అయితే ఒక్కొక్కరినీ తీసుకెళ్లేందుకు ఏలూరు నుంచి విజయవాడ 60 కిలోమీటర్ల దూరానికి రూ.5 వేలు డిమాండు చేయడంతో కుటుంబ సభ్యులు అంత డబ్బుల్లేవని తల్లడిల్లారు.

– ఆంధ్రప్రదేశ్‌లో ‘మహాప్రస్థానం’ పథకం కింద మృతదేహాలను తరలించేందుకు ఉచితంగా వాహన సేవలను ప్రారంభించారు. 2017లో అప్పటి ప్రభుత్వం ఈ పథకానికి 50 వాహనాలను కేటాయించింది. అప్పటికి 13 జిల్లాల్లోని 11 టీచింగ్ హాస్పిటల్స్ తో పాటు విజయనగరం, పశ్చిమగోదావరి జిల్లా ఆసుపత్రుల్లో కూడా మహాప్రస్థానం సేవలను ప్రారంభించారు.

– ప్రభుత్వ గణాంకాల ప్రకారం రాష్ట్రంలో 53 మహా ప్రస్థానం వాహనాలున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 17 ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇవి సేవలు అందిస్తున్నాయి. ప్రభు త్వ లెక్కల ప్రకారం ఇప్పటి వరకు మహాప్రస్థానం వాహ నాల ద్వారా 1,19,214 మృతదేహాలను తరలించారు. ఇందు కోసం వాహనాలు సుమారు 10 లక్షల కిలోమీటర్లు తిరిగాయి. అత్యధికంగా కాకినాడ జనరల్ హాస్పిటల్ నుంచి 17,839 మృతదేహాలను తరలించినట్లు లెక్కలున్నాయి.

– ఇదంతా గతం. ఇప్పుడు పరిస్థితి దారుణంగా ఉంది. మహా ప్రస్థానం వాహనాలు చాలా చోట్ల నిర్వహణ లేక మూలకు చేరాయి. కొన్ని చోట్ల వాహనాలు ఉన్నప్పటికీ నిరుపేదలకు సేవలు అందడం లేదు. సిఫార్సులకే అక్కడ పెద్దపీట వేస్తున్నారు. ఒకవేళ దీనిలో మృతదేహాలను తీసుకెళ్లినా డబ్బులు డిమాండు చేస్తున్నారు. దీంతో రాష్ట్రంలోని అన్నీ ఆస్పత్రుల వద్ద ప్రైవేటు అంబులెన్స్ లు బారులు తీరి కనిపిస్తున్నాయి.

– తిరుపతి ఘటన జరిగిన తర్వాత ప్రభుత్వం స్పందించింది. వెంటనే కలెక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చి ప్రైవేటు అంబులెన్స్ లకు ధరలు నిర్ణయించింది. ఆయా జిల్లాల పరిధిలో దూరాన్ని బట్టి వీటిని నిర్ణయించింది. అయితే అంబులెన్స్ ల దందాకు మాత్రం చెక్ పెట్టలేకపోయింది. ప్రైవేటు అంబులెన్స్ ల నిర్వహణ అనేది అధికారుల చేతుల్లో లేకుండా పోయింది.

– ఏపీలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో అంబులెన్స్ లు దాదాపు లేవు. స్వచ్ఛంద సంస్థలు, దాతలు ఇచ్చిన అంబులెన్స్ లు ఎప్పుడో మరమ్మతులకు గురైతే వాటిని మూలనపడేశారు. ఇతర పనులకు వాడుతున్నారు. ఇక ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరైన వైద్యం అందక, ఇతర ప్రాంతాలకు రిఫర్ చేస్తే తీసుకెళ్లేందుకు కూడా ఆస్పత్రుల వద్ద ప్రభుత్వ అంబులెన్స్ లు కరవే. దీంతో ప్రైవేటు వ్యాపారులు సొంత వాహనాలను సమకూర్చుకొని పేదల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు.

– అంబులెన్స్ లకు అనుమతి ఇవ్వాలంటే 21 అంశాలను పరగణనలోకి తీసుకోవాలి. అయితే వైద్య ఆరోగ్యశాఖ దీనిని ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రైవేటు అంబులెన్స్ లలో కనీసం లైఫ్ సపోర్టు యంత్రాలు లేకున్నా, చిన్నచిన్న వ్యాన్లకు సైతం అంబులెన్స్ లుగా అనుమతులు ఇస్తున్నారు. దీనిలోనూ అవినీతి రాజ్యమేలుతోందన్న విమర్శలు ఉన్నాయి.

– ప్రభుత్వం ఎన్ని చెబుతున్నా... అంబులెన్స్ లకు ప్రత్యేక నిధి కేటాయించి.. కొత్త వాహనాలను సమకూర్చడం లేదు. కేవలం 108 వాహనాలకు ప్రాధాన్యం ఇస్తోంది తప్పితే... ఆస్పత్రుల వద్ద ఎలాంటి సౌకర్యాలు ప్రజలకు అందుతున్నాయో అర్థం చేసుకోవడం లేదు. ఏదైనా జరిగితే కేవలం క్షతగాత్రులను ఆస్పత్రికి తీసుకురావడం వరకే బాధ్యత అనుకుంటోంది తప్పితే... వారి చికిత్స తర్వాత ఎలా అని ఆలోచిస్తే చాలా పరిష్కారాలు లభిస్తాయి.



# జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉత్తరాంధ్ర పర్యటన అడ్డుకోవడం హేయమైన చర్య

- ఉత్తరాంధ్రలో పవన్ కళ్యాణ్‌కి వస్తున్న ప్రజా ఆదరణ చూసి వైసీపీ కుట్రలు చేస్తుంది.
- అక్రమంగా అరెస్టు చేసిన జనసేన పార్టీ నాయకులను కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలి.
- వికేంద్రీకరణ గర్జన విఫలమైంది.
- పోలీసులు వైసీపీకి అనుకూలంగా కాదు చట్టానికి అనుగుణంగా పని చేయాలి




**విజయవాడ, (జనస్వరం) :** విశాఖ పర్యటనలో ఉన్న జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను అడ్డుకోవటం హేయమైనచర్య అని జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన మహేష్ అన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ విజయవాడ ఆధ్వర్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద విశాఖపట్నంలో పవన్ కళ్యాణ్ పర్యటనకు పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తూ అక్రమంగా జనసేన పార్టీ నాయకులను అరెస్టు చేశారని, తక్షణమే వారిని విడుదల చేసి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేసిన జనవాణి, ఇతర కార్యక్రమాలకు పోలీసులు వెంటనే అనుమతి మంజూరు చేయాలని, డిమాండ్ చేస్తూ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మహేష్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో పవన్ కళ్యాణ్ కి వస్తున్న ఆదరణ చూసి వైసిపి నాయకులకు కుట్రలు చేస్తున్నారని, వికేంద్రీకరణ గర్జన విఫలమైందని, దానికి నైరాస్యం చెంది వైసీపీ నాయకులు కుట్రతో ఎయిర్ పోర్ట్‌లో గందరగోళం సృష్టించారని, నిజంగా వేలాదిమంది జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు వైసీపీ మంత్రులు ఎమ్మెల్యేలు పెద్దలపై దాడులు చేస్తే వారు విమానం ఎక్కి విజయవాడ వచ్చి ప్రెస్మీట్లో పెట్టేవారా అని..?. విశాఖ సిటీ సీపీ శ్రీకాంత్ నిర్లక్ష్య వైఖరి వల్లే నిన్న ఎయిర్ పోర్ట్ లో అలజడి జరిగిందని, అందుకు వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని, వైసీపీ మంత్రులు రోజా జోగి రమేష్ జనసేన శ్రేణుల్ని రెచ్చగొట్టేలా ప్రవర్తించారని, సంఘటన గడిచి 20 గంటలు గడుస్తున్న విశాఖ సిపి ఇంతవరకు సీసీటీవీ ఫుటేజ్ కూడా విడుదల చేయలేకపోయారంటే అసలు అక్కడ ఘటనే జరగలేదని, కానీ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మీద అక్కసుతోనే ఇటువంటి అలజడి సృష్టిస్తున్నారని రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన ప్రజాస్వామ్యం అమలు కావడం లేదని అన్నారు. సీఎం జగన్ నియంతృత్వ పాలన మాత్రమే సాగుతుందని, ఇటువంటి వారికి ఏ విధంగా బుద్ధి చెప్పాలో పవన్ కళ్యాణ్ కి బాగా తెలుసునని, అక్రమంగా అరెస్టు చేసిన జనసేన పార్టీ నాయకులను కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కృష్ణ పెన్న మహిళా కోఆర్డినేటర్ మల్లెపు విజయలక్ష్మి మాట్లాడుతూ విశాఖపట్నంలో పోలీసులు జనసేన పార్టీ నాయకులపై కుట్రలు చేశారని పవన్ కళ్యాణ్ కి అడుగడుగున అడ్డు తగిలారని ఎటువంటి కుట్రలో కుయుక్తులు చూస్తూ ఊరుకోమని వెంటనే జనవాణిని నిర్వహించేందుకు అనుమతులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి పోతిరెడ్డి అనిత మాట్లాడుతూ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని పవన్ కళ్యాణ్ కి వస్తున్న ఆదరణ చూసి వైసీపీ నాయకులకు కుట్రలు చేస్తున్నారని, ఇటువంటి ఆపకపోతే తప్పక తగిన రీతిలో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. విజయవాడ నగర ఉపాధ్యక్షులు కామల్ల సోమనాథం మాట్లాడుతూ వైసీపీ నాయకులకు మతిభ్రమించిందని పవన్ కళ్యాణ్‌కి శనివారం విశాఖపట్నంలో ఆదరణ చూసి అవాక్కై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని, పవన్ కళ్యాణ్ ని డిబేట్ కి రమ్మనేటప్పుడు జగన్ కూడా అదే డిబేట్ కి వస్తారా..? అని సవాల్ విసిరారు. జోగి రమేష్ కి దమ్ముంటే విజయవాడ నగర అధ్యక్షులు పోతిన మహేష్ తో డిబేట్ చేయాలని సవాల్ విసిరారు. కృష్ణా పెన్నా మహిళా కోఆర్డినేటర్ రావి సౌజన్య మాట్లాడుతూ ప్రకృతి కూడా రాజధాని వికేంద్రీకరణపై ఇష్టం లేకనే భారీ వర్షం కురిసిందని, శనివారం సాయంత్రం పవన్ కళ్యాణ్ కి ప్రకృతి అనుకూలించబట్టే లక్షలాది మంది జనం పవన్ కళ్యాణ్ యాత్రలో భాగస్వామ్యం అయ్యారని, విశాఖపట్నంలో అలజడులు సృష్టించడం దుర్మార్గమని, ఇకనైనా వైసీపీ నాయకులు తీరు మార్చుకోవాలని లేనిపక్షంలో వీర మహిళలు తప్పక బుద్ధి చెప్తారని హెచ్చరించారు. 7వ డివిజన్ అధ్యక్షులు దోమకొండ మేరీ మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులను కార్యకర్తలపై నమోదు చేసిన అక్రమ కేసులను తక్షణమే రద్దు చేసుకొని వారిని బేషరతుగా విడుదల చేయాలని, పవన్ కళ్యాణ్ పై విషం చిమ్మితే చూస్తూ ఊరుకోమని ఎంతవరకైనా పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు వెన్న శివశంకర్, నగర ప్రధాన కార్యదర్శులు మొబిన, లింగం శివప్రసాద్, కార్యదర్శులు కొరగంజి వెంకటరమణ, బోట్ల సాయి కుమార్, శనివారపు శివ, పోలాసి దుర్గారాణి, గుండు రాము, పాల రజిని, డివిజన్ అధ్యక్షులు సిగనంశెట్టి రాము, పొట్నూరి శ్రీనివాస్ రావు, కూరాకుల సురేష్, నల్లబెల్లి కనకారావు, వేంపల్లి గౌరీ, బొమ్ము రాంబాబు, శంకర్, పుప్పాల శ్రీనివాస్, బాధిక శంకర్, దాసరి నాగరాజు, పోతిరెడ్డి వెంకటరమణ, విట్ల హరిప్రసాద్, వేముల వెంకటేష్, అల్లిబిల్లి రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి గన్ను శంకర్, ఆకారపు విజయ్ కుమారి, ఎస్.నరేష్, టీ.మురళీకృష్ణ, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో జనసేనపార్టీని అణచలేరు

### చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య

**చిత్తూరు, (జనస్వరం) :** రాష్ట్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ జనసేనపార్టీని అణచివేతకు గురిచేస్తూ, అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని చిత్తూరు జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి ఏపీ శివయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సాధారణంగా ప్రతిపక్షంలో ఉండే నాయకులు ప్రజల తరపున నిరసన కార్యక్రమాలు చేపట్టడం సహజం. ఐతే మన రాష్ట్రంలో అధికార వైసీపీ పార్టీ నేతలు గర్జన పేరుతో కార్యక్రమాలు నిర్వహించి ప్రతిపక్ష పాత్ర కూడా తానే పోషించాలని అనుకొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా "జనవాణి" కార్యక్రమం కోసం విశాఖ విచ్చేసిన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అడుగడుగునా పోలీసు ఆంక్షలతో అడ్డుకోవడమే కాకుండా పార్టీ ముఖ్య నాయకులను సైతం అక్రమ అరెస్టులు చేయడం దారుణం అని, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### కొఠారి ఆదిశేషు

**దెందులూరు (జనస్వరం) :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు ఆదేశాల మేరకు, రాష్ట్ర కార్యదర్శి ఘంటసాల వెంకటలక్ష్మి సూచనలతో, నియోజకవర్గ నాయకులు కొఠారు ఆదిశేషు ఆధ్వర్యంలో, దెందులూరు నియోజకవర్గం, చలచింతలపూడి పంచాయితీ, తిమ్మనగూడెం గ్రామంలో గ్రామ జనసైనికుల సమక్షంలో జనసేన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యంగా జనసేన పార్టీ మ్యానిఫెస్టో, జనసేనాని సిద్ధాంతాల గురించి గ్రామస్థులకు అవగాహన తీసుకువచ్చే విధంగా చర్చించి, ముందు ముందు నియోజకవర్గ జనసేన పార్టీ తరుపున జరిగే కార్యక్రమాల్లో జనసైనికులు పాల్గొని పార్టీ కోసం మరింత బలోపేతంగా ప్రతీ ఒక్క జనసైనికుడు కృషి చేయాలని తీర్మానించడం జరిగింది. గ్రామ సమావేశానికి ఊహించని విధంగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరవ్వడం శుభ పరిణామమని జనసైనికులు తెలియజేశారు.

## అక్రమంగా అరెస్టు చేసిన జనసేన నాయకులను, కార్యకర్తలను విడుదల చేయాలి

**- జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఘంటసాల వెంకటలక్ష్మి**



**దెందులూరు, (జనస్వరం) :** జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విశాఖ పర్యటనని అడ్డుకోవాలని ఉత్తరాంధ్ర జనసేన నాయకులను కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించి అజ్ఞాతంలో ఉంచిన పోలీసులు వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ దెందులూరు నియోజకవర్గ జనసేనపార్టీ ఆధ్వర్యంలో దెందులూరు గ్రామంలో ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన రాష్ట్ర కార్యదర్శి వెంకట్ లక్ష్మి మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగం ఇచ్చిన హక్కులతో విశేష ప్రజాదరణ ఉన్న ప్రతిపక్షంలో ఉన్నటువంటి పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి విశాఖపట్నంలో చేస్తున్నా జనవాణి కార్యక్రమాన్ని అడ్డుకోవాలనే ఉద్దేశంతో ఎలాంటి తప్పులు చేయనని ఉత్తరాంధ్ర జనసేన నాయకులు పైన అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి నిర్బంధించి అజ్ఞాత ప్రాంతంలో ఉంచడం అప్రజాస్వామిక చర్య అని ఈ ప్రభుత్వం యొక్క రాక్షస పాలనను చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా వందలాది పోలీసులతో నోవాటెల్ హోటల్ లో ఉన్న పవన్ కళ్యాణ్ బయటకు రాకుండా నిర్బంధం చేయడం చాలా దారుణం అని అన్నారు. నిన్న విశాఖ ఎయిర్ పోర్ట్ నుండి నోవాటెల్ హోటల్ కి పవన్ కళ్యాణ్ వచ్చేటప్పుడు ఆయన వాహనం ఎక్కి ఆయనను కార్యకర్తలకు అభివాదం చేయడానికి వీలు లేకుండా పదే పదే అడ్డుపడినా డిసిపి పవన్ కళ్యాణ్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన జనసేన నాయకులను, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు ఇళ్ళ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ముత్యాల రాజేష్, జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు, సాయి శరత్, జిల్లా కార్యదర్శి తేజస్విని, సంయుక్త కార్యదర్శి శ్రవణ్ గుప్తా, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు బొడ్డు గిరి బాబు, వీర మహిళలు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నారీస్వరం

## ఆంధ్ర ప్రదేశ్ రాజకీయ "దూషణ" పర్వం

రాజ్యాంగబద్ధంగా ప్రజా స్వామ్య వ్యవస్థలో విలువలతో కూడిన రాజకీయమే ఉండేది, హుందాగా, ప్రభుత్వాల పని తీరు,లేదా పార్టీల విధానాలపై విమర్శలు సంధించుకునే వారు కానీ నేటి రాజకీయాల్లో హుందాతనం, విలువలు కాకి ఎత్తుకెళ్ళి పోయింది, బూతులు, వ్యక్తిగత దూషణలు, బెదిరి ంపులు, తప్పుడు కేసుల బనాయింపులతో మూడు పూవులు, ఆరు కాయ లుగా వృద్ధి చెంది రాజ్యమేలుతున్నాయి.

రాజ్యాంగాన్ని, పౌరుల హక్కులను గౌరవించని ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యమనేది ప్రమాదంలో పడిపోయింది. జగన్ రెడ్డి ప్రభుత్వ తీరు రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయించిన నీరో చక్రవర్తి లా వ్యవహరిస్తోంది. ఉచితాల కోసం బటన్ నొక్కి ఖాతాల్లో వేస్తే చాలు ఇక ఏ అభివృద్ధి అవసరం లేదు అన్నట్లు ప్రవర్తిస్తుంది.

ప్రభుత్వ విధానాలను ప్రశ్నించకూడదు, మంచి చెప్పినా వినే పరిస్థితి లేదు సద్విమర్శలు తీసుకోలేరు, ఏది ప్రశ్నించినా వ్యక్తిగత దూషణలు, రాజ్యాంగం అంటే పరిహాసం అయిపోయింది, అధికారం చేతిలో ఉందని ఇష్టారీతిన వ్యవరిస్తున్నారు. ప్రజాస్వామ్యమంత అరాచకం మరొకటి లేదు. ప్రజాస్వామ్యానికి మరో ప్రత్యామ్నాయం లేదు అన్న ప్రజాస్వామ్యం కావాలనుకుంటున్నాం కాబట్టి అది ఎంతటి అరాచకంగా ఉన్నా భరించాల్సిందే. నైతిక ప్రవర్తన విషయంలో పాలకులకో న్యాయం ప్రజలకో న్యాయం. ప్రజలచేత, ప్రజల కొరకు, ప్రజల వల్ల అదే ప్రజాస్వామ్యం అనుకోవటం సమంజసంగా అనిపించట్లేదు.

రాష్ట్రంలో పాలన, ఎన్నికైన ప్రజా ప్రతినిధుల కంటే ఎక్కువగా పోలీసు యంత్రాంగం అధికారంలో ఉన్న పార్టీ కనుసన్నల్లో వారి ప్రాపకం కోసం ప్రతిపక్ష పార్టీలు, సామాజిక మేధావులను అణచివేయటం సామాన్యుని గళాన్ని వినిపించే జన వాణి కార్యక్రమానికి హాజరు కాకుండా అడ్డుకున్న విశాఖ ఘటన ద్వారా తేటతెల్లం అయింది.

రాజ్యాంగం ఇచ్చిన వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కులను హరించి వేస్తుంటే రాజ్యాంగాన్ని అమలు చేయాల్సిన పాలకులు హక్కులను కాలరాస్తే రాజ్యాంగాన్ని ఎవరు కాపాడతారు? ప్రశ్నించిన వారిని వెంట పడి వేధించడం, గృహ నిర్బంధం చేయటం, దాడులు, అధికారాన్ని అడ్డం పెట్టుకొని కేసులను బనాయించడం, అరెస్టులు చేయడం, మీడియాలో వారిపై అసత్య ప్రచారం చేయడం ఇదా ప్రజాస్వామ్యం? ప్రజాభిప్రాయాన్ని ప్రజా అవసరాలను పట్టించుకునే దిక్కే లేదు. రాజ్యాంగ వ్యవస్థలు స్వతంత్రంగా, నిష్పాక్షికంగా వ్యవహరించడం మాని అవినీతి, ఆశ్రిత పక్షపాతం, వివక్ష, మహిళలపై అత్యాచారాలు, వ్యక్తిగత దూషణలకు ఆలవాలంగా తయారయింది.

రాష్ట్ర రాజకీయ నాయకులు ఏ స్థాయికి దిగజరిపోతున్నారు గత వారం రాష్ట్రంలో జరిగిన పరిణామాలే అందుకు నిదర్శనం. ప్రజల దృష్టిలో వారి స్థాయి ఏంటో కూడా గమనించకుండా అవతలి వారిదే తప్పు అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. రాష్ట్రంలో ప్రశ్నించే పార్టీని బద్ధ శత్రువులా చూడటం పరిపాటిగా మారిపోయింది, విధాన పరమైన ప్రశ్నలకు, వ్యక్తిగత దూషణలు సమాధానంగా వస్తున్నాయి. ఎన్నికల్లో గెలిస్తే ఏదైనా మాట్లాడొచ్చు అనే ధోరణి కొనసాగుతుంది. అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ, ప్రభుత్వానికి, పార్టీకి మధ్య తేడా చూపించట్లేదు రాజకీయ స్పందనకు పరిపాలన మధ్య సరిహద్దులు ఉండట్లేదు.

రాజకీయంలో ప్రత్యర్థి పార్టీని ఓడించాలంటే ప్రజలను మెప్పించుకోగలగాలి ప్రత్యర్థి పార్టీ కంటే తమా పార్టీ విధి విధానాలు, సిద్ధాంతాల గురించి వివరించుకొని అని ప్రజలకు నమ్మకం కలిగించుకొని నిలబడాలి. బండబూతులు తిట్టడం, దౌర్జన్యాలు చేయటం, దాడులకు పాల్పడటం రాజకీయం కానే కాదు. ఈ రాష్ట్రంలో ఇదే గొప్ప రాజకీయంగా మారిపోయింది. మాటకు మాట చెప్తే తప్పు కాదు విధానాలు, వ్యవస్థల తీరు పై ప్రశ్నిస్తే వ్యక్తిగత దూషణలకు దిగజారిపోయి మాట్లాడటం ఆనవాయితీగా మారిపోయింది.

**ప్రజాస్వామ్యాన్ని పరిహాసిస్తున్న ఈ దిగజారుడు రాజకీయాలు మారాలి.**

ప్రజాస్వామ్యంలో ఎంత గొప్ప నాయకుడు అయినా అహంకారంతో వ్యవహరిస్తే, ప్రజలు గద్దె దించుతారు ఇది చరిత్ర చెప్పిన సత్యం. రాజకీయాల్లో అధికారాన్ని దక్కించుకోవడం చాలా కష్టమని, దక్కిన అధికారం నిలబడేదీ తక్కువ కాలమేనని ప్లేటో ఏనాడో చెప్పారు. నిజానికి రాజ్యాంగం ఇచ్చిన వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన అనేవి రాజ్యాంగం హామీ గా ఇచ్చిన హక్కులు. హక్కుల పరిరక్షణే ప్రజాస్వామ్య మనుగడకు ముఖ్యం. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే రాజ్యాంగం ఇచ్చిన హక్కులను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత.

**- నారీస్వరం**

# ఇక యుద్ధమే..!

(మొదటిపేజీ తరువాయి)

గత ఎనిమిదేళ్ల కాలంలో మొత్తం 6 సినిమాలు చేశాను. రూ. 100 నుంచి రూ. 120 కోట్లు సంపాదించాను. జీఎస్టీ మినహాయించి ఆదాయపన్నును రూ. 33,37, 04,701ను ప్రభుత్వానికి చెల్లించాను. పిల్లల భవిష్యత్తు కోసం దాచిపెట్టుకున్న ఫిక్స్ డిపాజిట్ సొమ్ము బ్రేక్ చేసి పార్టీ కార్యాలయం పెట్టాను. 2021 – 22 సంవత్సరాల్లో రూ. 5 కోట్లను పార్టీ ఫండ్ గా ఇచ్చాను. సైనిక బోర్డుకు, తెలంగాణ, ఆంధ్ర సీఎం రిలీఫ్ ఫండ్ల కు, ఇతర అవసరాలకు రూ. 12 కోట్ల మేర ఫండ్ గా ఇచ్చాను. రూ. 30 లక్షలు అయోధ్య రామాలయ నిర్మాణానికి విరాళంగా ఇచ్చాను. 2014లో పార్టీ స్థాపించిన దగ్గర నుంచి ఇప్పటి వరకు పార్టీకి ఉన్న ఐదు బ్యాంకు ఖాతాల్లో రూ. 17,58, 06, 383 ల కార్పస్ ఫండ్ ఉంది. రైతు భరోసా కోసం రూ. 3,50,78,221ల విరాళాలు వచ్చాయి. అలాగే ఇటీవల నా పుట్టిన రోజు సందర్భంగా నా సేన కోసం నా వంతు కార్యక్రమానికి రూ. 4,32,19,395 చొప్పున విరాళాలు అందాయి. ఇది మొత్తంగా పార్టీ ఆర్థిక బలం. ఒక స్కార్పియో వాహనం కొంటేనే వాళ్లు ఇచ్చారు.. వీళ్లు ఇచ్చారని ఏడ్చే వైసీపీ నాయకులకు ఇది నేను చెప్పే లెక్క.

**వైసీపీ... ఎక్కువమంది నీచుల సమూహం**

వైసీపీ ఎక్కువ మంది నీచుల సమూహం. అయితే ఆ పార్టీలోనూ మంచి నేతలు ఉన్నారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డి, ఆనం రామ్ నారాయణ రెడ్డి వంటి నేతలను ప్రత్యేకంగా గౌరవిస్తాను. యువరాజ్యం అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న తరువాత మొదటగా నాకు హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి భీమ్ రావు టాడా కూల్చివేత అంశం ప్రభావితం చేసింది. బాధితులతో మాట్లాడుతున్నప్పుడు ఓ తల్లి చెప్పిన మాటలు కన్నీళ్లు తెప్పించాయి. మూడు దశాబ్దాలుగా ఇక్కడే ఉన్నామని, ఇప్పుడు ఇక్కడ నుంచి వెళ్లిపోమంటే ఎక్కడికి వెళ్లాలని కన్నీటి పర్యంతం అయ్యింది. అంతే కాకుండా తన కూతురు స్నానం చేస్తుంటే చుట్టుపక్కల ఆకతాయిలు అసభ్యంగా చూస్తుంటే వాళ్లను ఎలా ఎదుర్కోవాలని ఆ తల్లి వేసిన ప్రశ్న నన్ను కుదురుగా కూర్చోనియలేదు. ఆ ఆవేదనతోనే అప్పట్లో కాంగ్రెస్ నాయకులను పంచెలు ఊడదీసి తరిమికొట్టాలని చెప్పాను. అయితే జనసేన పోరాట యాత్ర సమయంలో గోదావరి జిల్లాకు చెందిన నాకు ఇష్టమైన ఒక కాంగ్రెస్ నాయకుడు ఆ మాటను గుర్తు చేసి పంచెలు కట్టుకున్నప్పుడల్లా నువ్వన్న మాట గుర్తుకొస్తుందని చెప్పినప్పుడు పశ్చాత్తాప పడ్డాను. ప్రస్తుతం స్పీకర్ గా ఉన్న నాయకుడే ఆ రోజు భీమ్ రావు బాడి నిరసనలో పాల్గొని వచ్చి మనం చేయాల్సింది చేశాం అని చేతులు దులుపుకోవడం నాకు ఇప్పటికీ గుర్తే. కానీ బాధితులకు న్యాయం జరిగే వరకు నా వేదన తీరలేదు.

**అధికారం అన్ని కులాలకు ఉండాలి.**

జనసేన పార్టీకి బలం, పోరాటపటిమ గల కార్యకర్తల సమూహం ఉంది. అయితే ఎన్నికల నిర్వహణ ఎలా అన్న దానిపై చాలా మందికి అవగాహన లేదు. పోలింగ్ బూత్ దగ్గర నిలబడటం అంటే యుద్ధం చేయడమే. దానిని మనం పూర్తి స్థాయిలో నేర్చుకొని చైతన్యవంతులం కావాలి. అధికారం కేవలం రెండు కులాల వద్ద ఉండిపోతుందంటే ఒప్పుకునే వ్యక్తిని కాదు. మా పార్టీలో అన్ని కులాల నాయకులు ఉన్నారు. నాకు కులం లేదు. ఇప్పటి వరకు అధికారం చూడని అన్ని కులాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించి వారికి తగిన అధికారం అప్పగించాలనేది నా ఆకాంక్ష. ఒక కులం ఎదగాలంటే... ఎదిగిన కులాలను తొక్కియాలని కాదు. మనం ఎదగాలని అర్థం. అణగదొక్కిన కులాల అధికారం కోసం నా జీవితంపణంగా పెట్టడానికి సిద్ధంగా ఉన్నాను. నాకు ఇష్టమైన వ్యక్తి విశాఖ కు చెందిన ప్రొఫెసర్ కె.చలం బహూకరించిన రామ్ మనోహర్ లోహియా రాసిన క్యాస్ట్ సిస్టమ్ పుస్తకం ఉద్దేశం ఇదే. ఒకరికి ఇబ్బంది కాకుండా నీ ఎదుగుదల ముందుకు తీసుకెళ్లాలి.

**రంగాన్ని ఎందుకు కాపాడుకోలేకపోయారు**

కాపు కులానికి చెందిన నాయకులు మేము పెద్ద సమూహమని, మాకు తిరుగులేదని ఏవోవో మాటలు చెబుతారు. కాపులకు ఇప్పటి వరకు అధికారం కోసం ఏం చేశారో ఎందుకు చెప్పరు. రంగా బతికుండగా ఆయన సభలకు లక్షలాది మంది వచ్చేవారని చెబుతారు, ఆయన ఎక్కడికి వెళితే అక్కడకు జనం తండోపతండాలుగా వచ్చేవారని ఇప్పటికీ అంటారు. రంగా తనకు రాజ్యంతో ప్రాణహాని ఉందని చెప్పినప్పుడు ఆయనను ఎందుకు రక్షించుకోలేకపోయారు. ప్రతి గ్రామం నుంచి పది మంది చొప్పున కీలక సమయంలో ఆయన వెంట ఎందుకు ఉండలేకపోయారు? కాపు కులాన్ని కించపరుస్తూ మాట్లాడే వైసీపీ కాపు ఎమ్మెల్యేలకు ఒకటి హెచ్చరిక చేస్తున్నాను.. మీరు కావాలంటే ఊడిగం చేసుకోండి. కులాన్ని అవహేళన చేస్తూ మాట్లాడితే మాత్రం సహించేది లేదు. వైసీపీలోని బంతి, కొట్టు, సన్నాసి అనే ముగ్గురు కాపు నేతలకు ఇదే చెబుతున్నాను. కులాన్ని కించపరిస్తే నాలుక కోస్తా, బంతి పూబంతి నన్ను సోదరుడు అంటారు. ఎవరూ మీకు సోదరుడు..? కొట్టు నువ్వు కావాలంటే నీ కొట్లో కూర్చో.. రాజకీయం నాకు తెలియదని నీకు ఎవరు చెప్పారు. ఎప్పుడు ఎలాంటి రాజకీయం చేయాలో నాకు బాగా తెలుసు, వెధవ వాగుడు వాగే కాపు వైసీపీ ఎమ్మెల్యేలకు స్వయంగా చెబుతున్నాను. మీ నాయకుడి అడుగులకు మడుగులు ఎత్తుకోండి. కులాన్ని మాత్రం కించపరచొద్దు. కాపుల గొప్పతనం తెలియాలంటే గాజుల లక్ష్మీనరసు చెట్టి జీవితం గురించిన పుస్తకం చదివితే కాపుల గొప్పతనం తెలుస్తుంది. జ్యోతిరావు పూల రాసిన గులాం గెరి పుస్తకం చదివితే కులం గొప్పతనం తెలుస్తుంది. ఆంధ్రుల సంక్షిప్త చరిత్ర చదివితే రాజకీయ జ్ఞానం వస్తుంది. పల్నాటి బ్రహ్మనాయుడిని ఆదర్శంగా తీసుకోండి. కన్న మనీయుడు అనే మాల కులం వీరుడిని సేనాని చేశారు. అనపాడు అనే బ్రాహ్మణ వ్యక్తిని సేనాని చేశారు. అన్ని కులాలను చేరదీసిన బ్రహ్మనాయుడు చరిత్ర తెలుసుకుంటే త్యాగాలు వారి గొప్పతనం తెలుస్తుంది.

**రాయలసీమ వెనుకబాటుకు కారణం ఎవరు**

మాట్లాడితే రాయలసీమ వెనుకబడింది అని చెబుతారు. స్వాతంత్ర్యం తరువాత ఆంధ్రప్రదేశ్ కు ఎక్కువ ముఖ్యమంత్రులు రాయలసీమ నుంచే వచ్చారు. మీరు చేసిన అభివృద్ధి ఏంటి? రాయలసీమకు ఇతర జిల్లాల నుంచి కనీసం ఎవరినీ రాకుండా చేసిన ఘనత అక్కడి నాయకులదే. రాయలసీమను బూచిగా చూపి అక్కడికి వెళ్లకూడదు అనేలా చేసిన చరిత్ర నాయకులది. 19వ శతాబ్దంలో సీమాంధ్ర సమాజం అనే బుక్ చదివితే రాయలసీమ గొప్పతనం అర్థమవుతుంది.

**విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా నేను చూస్తా**

దేశమంతటికీ 1947లో స్వాతంత్ర్యం వస్తే తెలంగాణకు మాత్రం 1948లో వచ్చింది. అప్పటి నుంచి ఆ ప్రాంతం వెనుకబడింది అనే భావన నుంచి పుట్టిన తెలంగాణ ఉద్యమం శ్రీకాంత దారితో సహా వెయ్యి మంది బలిదానాల నుంచి పుట్టిన రాష్ట్రం తెలంగాణ. అక్కడి ప్రజల్లో పోరాట స్ఫూర్తి, చైతన్యం ఎక్కువ. అలాంటి గొప్ప పోరాటం, చైతన్యం మనకెందుకు లేదు. విశాఖకు గుండె కాయలాంటి ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ చేస్తామని చెబుతుంటే మీకు ఎందుకు గుండె మండదు. యువతరం ఎందుకు ప్రశ్నించదు. ఇక్కడి రాజకీయ నాయకులకు ఉక్కు పరిశ్రమ ఎలా సాధించుకున్నామో? ఎన్ని బలిదానాలు దాని వెనుక ఉన్నాయో చెప్పే తీరిక, అవగాహన లేదు. 32 మంది బలిదానాల కారణంగా విశాఖ ఉక్కు సాధ్యమైంది. ఇప్పుడు యువతకు దీని గురించి చెప్పేవారెవరు? బూతులు తిట్టడం తప్పితే వైసీపీ సన్నాసులకు ఏం తెలుసు. జిందాల్ స్టీల్ కు మైన్స్ ఉండగా విశాఖ ఉక్కుకు సొంత గనులు ఎందుకు తీసుకురాలేకపోయారు? అసలు దీని వెనక ఉన్న మతలబు ఏంటి? విశాఖ ఉక్కు పరిశ్రమ పోరాటం విషయంలో పూర్తి చిత్తశుద్ధితో ఉన్నాను. నన్ను నమ్మండి. కచ్చితంగా విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ కాకుండా చూస్తాను. కాకపోతే మీరు ఇళ్లలో ఉండి ఉద్యమం చేయాలంటే కుదరదు. అంతా,రండి కలిసికట్టుగా పోరాటం చేద్దాం. భయం వీడండి. చల్లబాయ్ పటేల్ తరువాత అంతటి బలమైన దేశ హోం మంత్రి అమిత్ షాతో నేను మాట్లాడాను. మీకెందుకు భయం. ఉత్తరాంధ్ర గురించి మాట్లాడుతున్నారు. అసలు ఏం తెలుసు మీకు ఉత్తరాంధ్ర గురించి..? తప్పెట గుళ్లు మూలాలు తెలుసా? కోరాపుట్ నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో తిరిగారా? ఉద్దానం సమస్యపై అవగాహన ఉందా?

**చావోరేవో తేల్చుకుంటాం.**

విశాఖ ఘటనలు వివరించేందుకు గవర్నర్ వద్దకు మా బృందాన్ని పంపిస్తాం. వ్యక్తిగత విషయాలు వచ్చిన ప్రతిసారి భారతమ్మను అనేశారని వైసీపీ కార్యకర్తలు అంటారు. నాకు జన్మనిచ్చిన తల్లి అంజనాదేవి ని ఇష్టానుసారం తిట్టించారు. దానికి నేను ఎంత వేదన అనుభవించానో మీకేం తెలుసు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి తెలంగాణకు అవసరం. జనసేన నాయకులు శ్రేణులు యుద్ధానికి సంసిద్ధం కండి" అని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వానిది పిరికి పంద చర్య

- జనసేన నేతల నైతికస్థైర్యాన్ని దెబ్బతీసేందుకే అక్రమ కేసులు
- ఇలాంటి చర్యలకు భయపడేది లేదు.. న్యాయపోరాటం చేస్తాం
- జనసేన ప్రధాన కార్యదర్శులు బొలిశెట్టి సత్య, టి. శివశంకర్

**విశాఖ (జనస్వరం) :** రోజు రోజుకీ జనసేన పార్టీకి, పార్టీ నాయకులకు ఆదరణ పెరుగుతుందన్న అక్కసుతో పార్టీ నేతల నైతిక స్థైర్యాన్ని దెబ్బ తీసేందుకే వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిందని పార్టీ ప్రధాన కార్యదర్శులు బొలిశెట్టి సత్య, తమ్మిరెడ్డి శివశంకర్ లు ఆరోపించారు. విశాఖలో పులివెందుల రాజ్యాంగాన్ని అమలు చేయాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరిం‌చారు. పవన్ కళ్యాణ్ విశాఖ పర్యటన.. తదనంతర పరిణామాల నేపథ్యంలో పోలీసులు పెట్టిన కేసులు ఏ1, ఏ2గా ఉన్న వీరిద్దరు అప్పటి నుంచి అజ్ఞాతంలో ఉన్నారు. హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. నిజంగా తప్పు చేస్తే.. దోషులు ఎవరైనా సరే శిక్షించాల్సిందే. అయితే ఇలా అక్రమ కేసులు పెట్టి వేధింపులకు పాల్పడదామని చూస్తే మాత్రం ఎవరూ చూస్తూ ఊరుకోరు. ఎన్నికల ముందు జరిగిన బాబాయ్ హత్య కేసులో అసలు నిందితులు ఎవరో ఇప్పటి వరకు తేల్చలేకపోయారు. మంత్రి రోజాపై హత్యాయత్నం అంటూ ఎలాంటి విచారణ లేకుండా 155 మంది జనసేన శ్రేణుల మీద కేసులు పెట్టి అరెస్టు చేసేశారు. రాజకీయాల్లో మార్పు కోసం.. రాజకీయాల ప్రక్షాళణ కోసం.. పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి కోసం పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించారు. ఒక భావజాలం.. సిద్ధాంతం మీద ఆధారపడి మా పార్టీ ముందుకు వెళ్తోంది. పార్టీ కార్యక్రమాల్లో భాగంగా మూడు రోజుల పాటు విశాఖలో పర్యటించి అంతర్గత సమావేశాలు నిర్వహించుకోవాలని నిర్ణయించారు. జనసేన పార్టీ అధ్యక్షులు మార్పు కోసం రాజకీయాల్లో ప్రక్షాళణ కోసం మధ్యతరగతి అభివృద్ధి కోసం పార్టీ పెట్టారు.. సిద్ధాంతం.. భావజాలం మీద ఆధారపడి నడుతోంది. అన్ని కార్యక్రమాలు అంతర్గత సమావేశాలే..16వ తేదీ జనవాణి సమస్యలు వినే కార్యక్రమం.. కార్యక్రమాల వివరాలు పోలీసు అధికారులకు తెలియచేశాం.. స్వాగతం రూట్ మ్యాప్ తెలియపర్చాం..16వ తేదీ



జనవాణి, 17వ తేదీ పార్టీ శ్రేణులతో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలతో పోలీసుల అనుమతి తీసుకున్నాం. 15వ తేదీ అధినేతకు భారీ ర్యాలీ రూపంలో స్వాగతం తెలపనున్న విషయాన్ని కూడా తెలియపర్చాం. జనసేన పార్టీ కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక ఆ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు పోలీసులను అడ్డుపెట్టుకుని కుట్ర చేశారు. ఒక ఐపీఎస్ అధికారి వచ్చి పవన్ కళ్యాణ్ చెయ్యి పైకి ఎత్తకూడదని, ప్రజలకు అభివాదం చేయకూడదని హుకుం జారీ చేయడమేంటి? మా అధినేతకు స్వాగతం పలికేందుకు గం. 3.26 నిమిషాలకు అంతా వీఐపీ లాంజ్ లోకి వెళ్లాం. 4 గంటలకు హత్యాయత్నం జరిగిందని పోలీసులు చెబుతున్నారు. ఇంతకంటే రుజువులు ఏం కావాలి. ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేదా అన్న అనుమానం కలుగుతోంది. ప్రజల తరపున మాట్లాడే గొంతును నొక్కాలన్న ఆలోచనతో నియంతృత్వ పోకడలతో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. కుట్రలో భాగంగానే విశాఖలో జనసేనకు నాయకత్వం వహిస్తున్న నేతలందర్నీ అరెస్టు చేశారు. వారి నైతిక స్థైర్యాన్ని దెబ్బ తీసే పిరికి పంద చర్య ఇది. ప్రభుత్వం, యంత్రాంగం రాజ్యాంగం ప్రకారం నడుచుకోవడం లేదు. సొంత రాజ్యాంగాన్ని ఇక్కడ అమలు చేయాలని చూస్తున్నారు. విలువలు లేని పాలన సాగించాలని చూస్తున్నారు. దీన్ని ప్రజలు హర్షించరు. బ్యూరోకాట్లు కూడా పాలకులకు పెంపుడు కుక్కల మాదిరి వ్యవహరించరాదు. అధికార పార్టీ ఇచ్చిన లిస్టు ప్రకారం కేసులు పెట్టడమేంటి? ఇది ఆమోదయోగ్యమైన చర్య కాదు. సైద్ధాంతిక పోరాటాలు ఉండాలి తప్ప.. ఇలాంటి పద్ధతులు మంచిది కాదు. గూండా రాజ్యం చలాయించాలని చూస్తే%%% చూస్తూ ఊరుకోమని అన్నారు. మీడియా సమావేశంలో పార్టీ డాక్టర్ సెల్ ఛైర్మన్ డాక్టర్ బొడ్డేపల్లి రఘు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజానగరంలో జనసేనలో భారీ చేరికలు



**రాజానగరం (జనస్వరం) :** రాజానగరం నియోజకవర్గ రాజకీయాల్లో పెను మార్పు తీసుకొచ్చి జనసేన పార్టీని అంచెలంచెలుగా విస్తరింపజేస్తూ.. ప్రజాక్షే త్రంలో ప్రజలకోసం బలంగా పోరాడుతున్న బత్తుల బలరామకృష్ణ, బత్తుల వెంకటలక్ష్మి లను ఎందరో ఆదర్శంగా తీసుకుని జనసేన వైపు అడుగులు వేస్తు న్నారు. జనసేన పార్టీ విధివిధానాలు, బత్తుల దంపతులు ప్రజలకు చేసే మేలు కు ఆకర్షితులై శుక్రవారం రాజానగరం నియోజకవర్గం, సీతానగరం మండ లం, సీతానగరం గ్రామంలో వైసీపీ, టీడీపీ పార్టీల నుంచి సుమారు 60 మంది జనసేన నాయకురాలు, నా సేన కోసం నా వంతు కమిటీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో గోకాడ సూర్య వతి, బైలపూడి శ్రీను, పాదులపు రవీంద్ర ల సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. బత్తుల వెంకటలక్ష్మి నూతన నాయకులకు, కార్యకర్తలకు జనసేన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ నూతనంగా పార్టీలో చేరిన వారికి జనసేన పార్టీ అండగా ఉంటుందని, అందరూ పార్టీ బలోపేతానికి కృషి చేసి జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ని ముఖ్య మంత్రిని చేయాలని తెలిపారు. ఈ కార్యక్ర మంతో సీతానగరం మండలంలోని మారుతున్న రాజకీయ సమీకరణాలకు మరింత బలం చేకూరింది. అడుగడుగునా జనసేనకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ బత్తుల బలరామకృష్ణ దంపతుల నాయకత్వంలో రాజానగరం నియో జకవర్గ అభివృద్ధి ఎన్నడూ లేని విధంగా ఉండబోతోందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన శ్రేణులు మట్ట వెంకటేశ్వరరావు, మాధవరావు వీరభద్రరావు, రొంగలి అభిరామ్ నాయుడు, కవల సురేష్, బైలపూడి శ్రీను, గోకాడ సూర్యవతి, రవి, సందీప్, నాగేంద్ర, అడపా నరసి ంహ, ప్రగడ శ్రీహరి, ముత్యాల మహేష్, నారాయుడు, కిలాడి యర్రయ్య, ప్రసాద్, బ్రహ్మం, వివేక్, సీరంగం మణి తదితరులతోపాటు జనసేన శ్రేణులు, జనసైనికులు,

# జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను అడ్డుకోవడంతో ప్రజాస్వామ్యానికి చీకటి రోజు

- మనమంతా ఏపీలో ఉన్నామా లేక తాలిబాన్ పాలనలో ఉన్నామా అర్థం కాని పరిస్థితి
- పవన్ కళ్యాణ్ కు జెడ్ క్యాటగిరీ సెక్యూరిటీ కల్పించాలని కేంద్రాన్ని కోరుతున్నాం.
- వైసీపీ రాజకీయ పార్టీ కాదు.. పెట్టుబడి దారీ వ్యవస్థ
- విశాఖపట్నంలో మిషన్ బిల్డ్ పేరుతో వైసీపీ నేతలు దోచుకున్నారనేది వాస్తవం కాదా?




విజయవాడ, (జనస్వరం) : జనసేనపార్టీ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని అడ్డుకోవడం అంటే ప్రజాస్వామ్యానికి చీకటి రోజుఅని, జగన్ రెడ్డి డైరెక్షన్ లోనే పోలీసులు పని చేస్తున్నారని, చట్ట ప్రకారం నడుచుకోవడమే పోలీసులు మరచిపోయారని, రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని చెప్పడానికి ఇంతకన్నా నిదర్శనం ఎం కావాలని? పవన్ కళ్యాణ్ జనవాణి నిర్వహిస్తే ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటి చెప్పాలని, మా పార్టీ కార్యక్రమాలు చేసుకోవడానికి వైసీపీ అనుమతి కావాలా అని? మనమంతా ఏపీలో ఉన్నామా లేక తాలిబాన్ పాలనలో ఉన్నామా అర్థం కాని పరిస్థితి అని, వైసీపీ పార్టీకి అనుకూలంగా పని చేసే పోలీసులు జీతాలు కూడా వారి వద్దే తీసుకోవాలని, విశాఖలో పవన్ కళ్యాణ్ పై పోలీసులు వ్యవహరించిన తీరు చూశాక మాకు పోలీసులపై నమ్మకం పోయిందని, ఏపీలో పరిస్థితులను చక్కదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, పవన్ కళ్యాణ్ కు ఏపీ పోలీసులు రక్షణ కల్పించలేని పరిస్థితి ఉందని, పవన్ కళ్యాణ్ కి జెడ్ క్యాటగిరీ సెక్యూరిటీ కల్పించాలని కేంద్రాన్ని కోరుతున్నామని, పోలీసులు ఎవరి డైరెక్షన్లో, ఎందుకోసం పని చేస్తున్నారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని, ప్రజా స్వామ్యానికి విరుద్ధంగా, చట్టానికి వ్యతిరేకంగా విశాఖలో పోలీసులు తీరు చాలా దుర్మార్గమని, రాష్ట్రాన్ని వైసీపీ రాక్షసులు అన్ని విధాలా నాశనం చేస్తున్నారని, విపక్ష పార్టీల కార్యక్రమాలను కుట్రపూరితంగా అడ్డుకుంటున్నారని, వైసీపీ రాజకీయ పార్టీ కాదని, పెట్టుబడిదారుల పార్టీఅని ఎన్నికలలో వందల, వేల కోట్లు ఖర్చు పెట్టి.. గద్దెనెక్కాక రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారని, వైసీపీ నాయకులు ఒక్కో నియోజకవర్గానికి 25కోట్ల నుంచి వంద కోట్ల వరకు ఖర్చు పెడుతున్నారని, అందుకే ఇది రాజకీయ పార్టీ కాదు.. పెట్టుబడి దారీ వ్యవస్థతో అని, అందుకే దోచుకుంటున్నారని, ఇసుక, మైనింగ్, మద్యం, అవినీతితో అందిన కాడికి దోచుకుంటున్నారని, పవన్ కళ్యాణ్ కి ఎంతో ముందు చూపు ఉంది కాబట్టే.. వైసీపీ వస్తే ఏం జరుగుతుందో ఎప్పుడో చెప్పారని, ఆయన చెప్పిన విధంగానే రౌడీ యిజం, గూండా యిజం, కబ్జాలు పెరిగిపోయాయని, వైసీపీ ముక్త ఆంధ్రప్రదేశ్ రాకపోతే ఏపీలో ప్రజలకు, యువతకు భవిష్యత్ ఉండదని, వైసీపీ పెట్టుబడిదారీ వ్యవస్థకు చరమ గీతం పాడాలని, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెట్టారని, అనేకచోట్ల నిర్బంధించి మానసికంగా వేధించారని, 72 మందిలో 62 మందిని సొంత పూచీకట్టుపై విడుదల చేశారంటే పోలీసులకు చెంప దెబ్బ కాదా? అని 307 సెక్షన్ కూడా కోర్టు మార్చిందంటే ఎంత కుట్రతో పోలీసులు కేసులు పెట్టారో ఆలోచన చేయాలని, పవన్ కళ్యాణ్ ఉత్తరాంధ్ర పర్యటన ప్రకటించిన నాటి నుంచే వైసీపీ నేతలు అవాస్తవాలతో విషం చిమ్మారని, విశాఖపట్నం నుంచి వెళ్లిపోయిన లూలు, అదానీ గ్రూప్, ఇతర సంస్థల గురించి మంత్రి అమర్నాథ్ ఎందుకు మాట్లాడటం లేదని, విశాఖపట్నంలో మిషన్ బిల్డ్ పేరుతో వైసీపీ నేతలు దోచుకున్నారనేది వాస్తవం కాదా? అని, జగన్ దెబ్బకు పరిశ్రమలు మూసివేసి.. విశాఖ వదిలి వెళ్లిపోయారని, దీనిపై శ్వేత పత్రం విడుదల చేయాలని, పవన్ కళ్యాణ్ గారు విశాఖలో లాంగ్ మార్చ్ నిర్వహిస్తే లక్షల మంది తరలి వచ్చారని ఆరోజు ఇసుక విధానాన్ని మార్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారని, బీజేపీతో పొత్తులో ఉన్నా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా లక్షలాది మందితో సభ పెట్టారని, పవన్ పోరాటం ఫలితం వల్లే కేంద్రం వెనక్కి తగ్గిందని, ఉత్తరాంధ్రలో పవన్ కు బాగా ఆదరణ వస్తుందనే సమాచారం వల్లే జగన్ కుట్ర చేసి అడ్డుకున్నారని, రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి జాడ లేదని కానీ అభివృద్ధి వికేంద్రీకరణ ఏమిటో అని, ఈ అంశాలపై వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని, ఎవరి చెవుల్లో పూలు పెట్టాలని మీరు ఇటువంటి అసత్యాలను ప్రచారం చేస్తున్నారని, జగన్ స్వయంగా మూడు రాజధానుల బిల్లులను ఉపసంహరించుకుంటున్నామని అసెంబ్లీలో చెప్పారని, ఇంకా మూడు రాజధానుల పేరుతో ప్రజలు, ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొడతారని, వైసీపీ కుట్రలు, కుతంత్రాలన్నీ ప్రజలు గమనిస్తున్నారని సమయం వచ్చినప్పుడు మిమ్మలను తరిమి కొడతారని, రాజధాని అమరావతి అని అందరూ ఆమోదించిన నాడు.. ఉత్తరాంధ్ర నాయకులు ఏం చేస్తున్నారని, వైసీపీ నేతలు మాత్రమే అమరావతి పై విషం చిమ్ముతున్నారని, రైతుల పోరాటంలో న్యాయం ఉంది కాబట్టే.. జనసేనతో పాటు అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలిచాయని, రాజధాని కోసం భూములు ఇచ్చి బజారు పడిన రైతులపై కుట్రలు చేయడానికి సిగ్గుండాలని, అప్పు ఎనిమిది లక్షల కోట్లు పెరిగిందని, అభివృద్ధి మాత్రం కనిపించడం లేదని, విశాఖలో వైసీపీ నేతలు చేసిన కబ్జాలు, దారుణాలపై జనవాణిలో బయట పడతాయనే భయం పట్టుకుందని, అందుకే పవన్ పర్యటనను పోలీసులు అడ్డం పెట్టుకుని ఆపారని, వచ్చే ఎన్నికలలో పవన్ కళ్యాణ్ విజయాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు విలేకరుల సమావేశంలో లీగల్ సెల్ సభ్యులు గంజి పవన్, నగర కమిటీ సభ్యులు సబ్బిన్నర్ నరేష్, మూడో డివిజన్ అధ్యక్షులు పొట్నూరి శ్రీనివాస్, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట పట్టణంలో జనసేనపార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం



రాజంపేట (జనస్వరం) : అన్నమయ్య జిల్లా, రాజంపేట పట్టణంలో కాపు సంక్షేమ యువసేన, మహిళాసేన, సభ్యులు ఆత్మీయ సమావేశం జనసేనపార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా రామ శ్రీనివాస్ మాట్లాడుతూ వివిధ మాధ్యమాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలో ప్రతిఒక్కరు కాస్త సమయం వెచ్చించి క్షేత్ర స్థాయిలో ప్రత్యేకంగా దృష్టి సారించి సామాజిక మార్పు అభ్యున్నతి కోసం బలోపేతం దిశగా అందరినీ సోదరా, సోదరీ భావంతో కలుపుకుని ముందుకు వెళ్ళాలని కోరారు. అలానే జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వానికి మద్దతుగా ఆయన ఆశయ భావాలకు అనుగుణంగా తమ ప్రాంతాల్లో అందరూ కలిసి చైతన్యం నింపాలని కోరారు. ఇతరులతో నిరంతర ప్రక్రియగా మమేకం అవుతూ అందరి మద్దతు కూడగట్టుకొని రాబోయే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ద్వారా రాజ్యాధికారం సాధించుకునేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, నరసింహా, రామ శ్రీనివాస్, రెడ్డిరాణి, సుభాషిణి, నియోజకవర్గ అధ్యక్షులు గోపాల్, రాజేష్, చిరంజీవి యువత అధ్యక్షులు నాగార్జున, యువతి, యువకులు పాల్గొన్నారు.

## విశాఖలో అరెస్టులపై భగ్గుమన్న జనసేన వీరమహిళలు



అమలాపురం, (జనస్వరం) : విశాఖలో జనసేన నాయకుల అక్రమ అరెస్టులకు నిరసనగా అమలాపురం జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు అమలాపురం నల్లవంతెన వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జిలతో నిరాదాలు చేశారు. ఈ సందర్భంగా జనసేనపార్టీ నాయకులు, దళిత నాయకులు ఇసుక పట్ల రఘుబాబు మాట్లాడుతూ జనసేనపార్టీ ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించే "జనవాణి" కార్యక్రమం కోసం విశాఖ విచ్చేసిన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అడుగడుగునా పోలీసు ఆంక్షలతో అడ్డుకోవడమే కాకుండా పార్టీ ముఖ్య నాయకులను సైతం అక్రమ అరెస్టులు చేయడం దారుణం అని, వారిని వెంటనే విడుదల చేయకపోతే నిరసనలు మరింత ఉద్రిక్తం చేస్తామన్నారు. అదేవిధంగా జనసేన పార్టీ రాష్ట్ర డాక్టర్ సెల్ కార్యదర్శి వీర మహిళ నాగ మానస మాట్లాడుతూ విశాఖపట్నంలో జరిగే జనవాణి కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు సమస్యలపై వినతులు ఇవ్వడానికి వెళ్లిన పార్టీ నాయకులపై జనసైనికులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు గురి చేయడం అప్రజాస్వామికం అని, ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని, తక్షణమే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ల సతీష్, మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, లింగోలు పండు, పడాల నానాజీ, రాష్ట్ర నాయకులు నాగ మానస, బట్టు పండు, ఆర్. డి.యస్.ప్రసాద్, పప్పుల నానాజీ, వాకపల్లి వేంకటేశ్వరరావు, పోలిశెట్టి చిన్ని, రావూరి భాస్కర రావు, డి.యస్.కుమార్, బందారు వేంకటేశ్వరరావు, తిక్కా సరస్వతి, చేట్ల మంగతాయారు, కర్రి లక్ష్మి దుర్గ, వానపల్లి దేవి, కరాటపు వాణి, దేగల వెంకన్నబాబు, సాధనాల మురళి, పిల్లా రవి, మండేల గోపి, పాలురి నారాయణ స్వామి, నల్లా వేంకటేశ్వరరావు, నిమ్మకాయల రాజేష్, అల్లాడ రవి, దుర్గారావు, గట్టెం వీరు, పుప్పాల పెద్ద, నిమ్మకాయల సాయి, కల్వకొలను శివ, జనసైనికులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనవాణి కార్యక్రమాన్ని ఆపినా, జనసేనపార్టీ బలోపేతాన్ని ఆపలేరు



మత్స పుండరీకం

పాలకొండ (జనస్వరం) : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ విశాఖపట్నం వేదికగా చేపట్టిన జనవాణి జనసేన, ఉత్తరాంధ్ర జిల్లా జనసేన పార్టీ నాయకుల సమావేశాలను జరగకుండా చేశామని వైస్సార్సీపీ నాయకులు సంబర పడవొద్దు ముందుది ముసళ్ళ పండుగ మరిచిపోవొద్దు అని జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు మత్స పుండరీకం అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో జనసేన పార్టీని నలణవాలనే ఆలోచనతో వైస్సార్సీపీ నాయకుడు జగన్ చూస్తున్నాడు. పవన్ కళ్యాణ్ పేరు విన్న జగన్ కి గుండెల్లో దడ పుడుతుంది. నేడు రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న పార్టీ జనసేన అని జనవాణి ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రభుత్వంకి పరోక్షంగా సహకరిస్తుంది. నేడు రాష్ట్రంలో జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అరెస్టులతో ఆంధ్రప్రదేశ్ లో జనసేన పార్టీ బలాన్ని, బలగాన్ని, బలోపేతాన్ని ఆపలేరని అన్నారు. మరికొద్ది రోజుల్లో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారి పర్యటన ఉత్తరాంధ్ర జిల్లాలో ఉంటుంది అని, జనసైనికులు నిరుత్సాహ పడవలసి అవసరం లేదని మత్స. పుండరీకం అన్నారు.

## ఇది ప్రజాస్వామ్యమా..? జగన్ రెడ్డి జాగీరా..?
### జనసేన నాయకులు భూపతి మురళి మోహన్

ఒంగోలు (జనస్వరం) : ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి జనవాణి కార్యక్రమంలో భాగంగా వైజాగ్ వెళ్లిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారిని అక్రమంగా నిర్బంధించి అక్రమంగా జనసేన నాయకులను అరెస్ట్ చేయడం చూస్తుంటే మనం అసలు ప్రజాస్వామ్యంలో ఉన్నామా అని అనిపిస్తుందని నాగులుప్పలపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షులు భూపతి మురళి మోహన్ ధ్వజమెత్తారు. ఆయన మాట్లాడుతూ ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయం పబ్బం గడుపుతున్న ఈ జగన్ రెడ్డి కి ప్రజలు త్వరలో బుద్ధి చెబుతారని, ఈ జగన్ రెడ్డి కి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ధ్యాస లేదు ఉన్న ధ్యాస అంతా ఒకటే ప్రశ్నించే వారిపై కేసులు పెడుతూ, వారిని ఇబ్బంది పెట్టడమే పని గా పెట్టుకున్నారు. ఈ వైస్సార్సీపీ ప్రభుత్వం లో అన్ని వ్యవస్థలు నాశనం అయ్యాయి. ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం లో రైతన్నకు భరోసా లేదు, మహిళలకు భద్రత లేదు, యువతకు భరోసా లేదు, అలాంటి ఈ తరుణం లో ప్రజా సమస్యల పై పోరాడుతూ ప్రజల్లో ఆదరణ పొందుతున్న జనసేన పార్టీని చూసి ఓర్వలేక ఎక్కడికి అక్కడ జనసేన నాయకులు మీద, కార్యకర్తల మీద, వీర మహిళల మీద కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారు. ఉత్తరాంధ్రలో అరెస్టు చేసిన జనసేన నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము లేనిపక్షం లో అధినేత పవన్ కళ్యాణ్ గారి సారధ్యంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి సిద్ధమవుతామని అన్నారు.

## ప్రజలనుండి వచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్ జైలునుంచి వచ్చిన నాయకుడు జగన్



విజయనగరం (జనస్వరం) : జనవాణి కార్యక్రమం నిమిత్తం ఉత్తరాంధ్ర పర్యటనకు వచ్చిన జనసేన అదినేత పవన్ కళ్యాణ్ కు స్వాగతం పలికిన జననీరాజనం చూసి ఓర్వలేకే వైఎస్సార్సీపీ నాయకులు జనావాని కార్యక్రమాన్ని అడ్డుకోవడం జరిగిందన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు పెట్టిన ఉత్తరాంధ్రా గర్జన విఫలమవడంతో జనసేనపైన, నాయకులపైన, జనసైనుకులపైన బురదచల్లే ప్రయత్నాలు చేసి, అక్రమకేసులు బనాయించి అధికార మదంతో ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్ అధికారులను పావుల్లా వాడుకొని అధికారాన్ని దుర్వినియోగపాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మీతాటాకు చప్పుళ్లకు జనసేన భయపడేది లేదని అదినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు మేమంతా యుద్దానికి సిద్ధమని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ జగన్ రెడ్డిలా జైల్ నుండి రాలేదని, ప్రజలనుండి బలమైన సిద్దాంతాలతో వచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని అందుకే జనసేనలో ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ లేకపోయినా ప్రభుత్వాన్ని ముచ్చెమటలు పట్టిస్తున్నారని అన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు), పత్రి సాయి కుమార్ పాల్గొన్నారు.

## అమరావతి రైతుల పాదయాత్రకు రాజోలు జనసైనికుల సంఘీభావం



**రాజోలు (జనస్వరం) :** అమరావతి రైతులు అమరావతి నుండి అరసవెల్లి వరకూ రాజధానిగా అమరావతి కొనసాగాలని, ఏకైక రాజధాని కొనసాగాలని పాదయాత్ర చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ పాదయాత్ర రాజోలు మీదుగా వెళ్తోంది. జనసేనపార్టీ మద్దతుగా జనసేన నాయకులు, జనసైనికులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార విభాగ కార్యదర్శి పొన్నల ప్రభ, జిల్లా కార్యదర్శి గుండా బత్తుల తాతాజీ, ఎంపీపీ మేడి చర్ల సత్యవాణి రాము, జనసేన నాయకులు గొల్లమందల పూర్ణ భాస్కరరావు, రాజోలు మండల అధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాస్ సఖినేటిపల్లి మండల అధ్య క్షులు గుబ్బల పణి కుమార్, ఉండపల్లి అంజి, పోలి శెట్టి గణేష్, చింత స్వామి, గంట్రోతు కిరణ్, మురళి, జనసేన నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## అమరావతి రైతుల పాదయాత్రకు సంఘీభావం తెలిపిన జనసేన నాయకులు



**రాజమండ్రి (జనస్వరం) :** అమరావతి మాత్రమే రాజధాని గా ఉండాలని రాజ ధాని కోసం భూములని త్యాగం చేసిన రైతుల పాదయాత్ర నేడు రాజమండ్రి పట్టణానికి చేరుకుంది. వారి ఉద్యమానికి మద్దతుగా సంఘీభావం తెలియ జేయడానికి వారికి జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో స్వాగతం పలకడానికి జనసేన శ్రేణులు, నాయకులు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంటు ఇన్‌చార్జ్ డీఎంఆర్ శేఖర్, రామచంద్రపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, జిల్లా నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్‌లు, జనసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రాలు ఇచ్చిన భూమి లేని కౌలు రైతులు

**నెల్లూరు (జనస్వరం) :** 30 ఏళ్లుగా సొంత భూమి లేక ,వ్యవసాయ కూలీలుగా, కౌలు రైతులుగా, ఉపాది హామీ పనులకి వెళ్తూ జీవనం సాగిస్తున్న కౌలు రైతులు జిల్లా జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు భరత్ మాట్లాడుతూ భూమి లేని రైతులకి, ప్రభుత్వము భూములు మంజూరు చేయాలని, వ్యవసాయం చేస్తూ సొంత భూమి లేక రైతులు కౌలు కట్టుకోలేక, ప్రభుత్వ పథకాలు అందక నష్టపోతున్నారన్నారు. అర్హత కలిగిన వారికి భూమి ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో కానగల శ్రీనివాస్ జయ ప్రసాద్, నరసింహ రాయల్, గంగాధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గర్జించే సింహాలు ఒక్క బటన్ తో రాష్ట్రాన్ని బాగు చేయలేరా ??

**డాక్టర్ యుగంధర్ పొన్న**

**కార్వేటి నగరం (జనస్వరం) :** మండల కేంద్రంలో జనసేన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జి %ణతీ% యుగంధర్ పొన్న మాట్లాడుతూ, ఒక్క బటన్ తో రాష్ట్రంలో రోడ్డు వేయలేరా? సిపియస్ ను రద్దు చేయలేరా? ఉద్యోగులకు పిఆర్సి ఇవ్వలేరా? పోలీసులకు డి ఏ డి ఏ లు ఇవ్వలేరా? ఫీజు రియంబర్స్మెంట్ చేయలేరా? విదేశీ విద్య స్కీముకి నిధులు ఇవ్వలేరా? విద్యుత్ చార్జీలు తగ్గించలేరా? 2.5 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేరా? డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వలేరా? పోలవరం పూర్తి చేయలేరా? పోలవరం నిర్వాసితులను ఆదుకోలేరా? 151 మంది ఎమ్మెల్యేలు, 22 మంది ఎంపీలు, తొమ్మిది మంది రాజ్యసభ సభ్యులు కనీసం ఒక గ్రామం



నైనా ఆదర్శ గ్రామంగా చేయలేరా? సంపూర్ణ మద్య నిషేధం చేయలేరా? ప్రత్యేక హోదా తీసుకురాలేరా? మీ చిన్నాన్నను చంపిన వారిని కనిపెట్టలేరా? వారికీ ఉరిశిక్ష వేయించలేరా? చెల్లెలికి రావాల్సిన చేయాల్సిన, రావాల్సిన న్యాయం చేయలేరా? రాష్ట్రంలో జరుగుతున్న అమ్మాయిల అఘాయిత్యాలపై చర్యలు తీసుకోలేరా? అని ఆగ్రహం వ్యక్తం చేసారు. పవన్ కళ్యాణ్ అంటే భయం మీకు అందుకే వేలమంది పోలీసులను మోహరింపచేసి మీ అసమర్ధతను చాటుకున్నారు. కేసులకు భయ పడే తత్త్వం మా అధినాయకునికి లేదని, అది మా జీన్స్ లోనే లేదని ఎద్దేవా చేసారు. రోజా నీ మిడిల్ ఫింగర్ని చక్రపాణి రెడ్డికి చూపించు, అయన నీకు చుక్కలు చూపిస్తున్నారనీ, లేదా బటన్ రెడ్డికి చూపించు, నిన్ను మెచ్చుకుంటాడని, మా జనసైనికులకు చూపించకు అసలే యువత, గర్జించే సింహాలు, ఈ సారి ఎన్నికల్లో నిన్ను ఓడించడం ఖాయమని తెలిపారు. చట్టం ఎప్పుడు న్యాయం వైపు ఉంటుందని తెలియజేసారు. న్యాయస్థానంలో మా నాయకులు అరెస్టు అయిన నాయకులకు అండగా ఉండి బయటకు తీసుకొస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు, టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, మండల ఉపాధ్యక్షులు విజయ్, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, ప్రధాన కార్యదర్శి నరేష్, టౌన్ ప్రధాన కార్యదర్శి చరణ్ రాజ్, కార్యదర్శి సూర్య, మణి, భరత్ సింహ పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిరంకుశ వైఖరి సరైనది కాదని హెచ్చరించిన పాలకొల్లు జనసేన నాయకులు

**పాలకొల్లు (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు విశాఖపట్నంలో నిర్వహించే జనవాణి కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన సందర్భంలో జ సైనికులు, నాయకులపై అక్రమ కేసులు పెట్టడం, పవన్ కళ్యాణ్ ని విశాఖపట్నంలో ఎక్కడికి వెళ్లకుండా హోటల్లో నిర్బంధానికి గురి చేయడం ప్రభుత్వ వైఖరికి పోలీసుల వైఖరికి నిరసనగా పాలకొల్లు జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని పవన్ కళ్యాణ్ గారి పర్యటనకు ఆటంకాలు కలిగించిన ప్రభుత్వ నిరంకుశ వైఖరి సరైనది కాదని అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించే కార్యక్రమాలకు ఆటంకాలు సృష్టించడం తగదని త్వరలోనే దీని యొక్క మూల్యం ఎన్నికల్లో చూస్తారని పేర్కొన్నారు. జనసేన బలం రోజురోజుకీ పెరగడం ప్రభుత్వం తట్టుకోలేక పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, పాలకొల్లు పట్టణ, మండల, యలమంచిలి మండలం, పోడూరు మండల నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించిన లింగపాలెం జనసైనికులు



**ఏలూరు (జనస్వరం) :** విశాఖలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై అనుచితంగా వ్యవహరించిన వైసీపీ ప్రభుత్వం విధానానికి నిరసనగా లింగపాలెం మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం అందించడం జరిగింది.. ఈ సందర్భంగా లింగపాలెం మండల అధ్యక్షుడు పంది మహేష్ బాబు మాట్లాడుతూ జనసేన నాయకులపై అక్రమ కేసులు బనాయించడం, వారిపై దాడులు, అరెస్టులు చేయడం, పోలీసుల చేత పవన్ కళ్యాణ్‌ని అణచివేయాలని చూస్తే రాష్ట్రంలోని కార్యకర్తలు తిరుగుబడతారని హెచ్చరించారు.. కార్య క్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మాదాసు కృష్ణ, ఉపాధ్యక్షులు తాళం మల్లేశ్వర రావు, కార్యదర్శులు పంది సతీష్ కుమార్, పొదిల మహేష్, బంటు సామ్యూల్, పఠాన్ సుభాని మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం జగన్ ను ఈఎన్టీ స్పెషలిస్ట్ కు చూపించాలి

- సీఎం జగన్ అవనిగడ్డలో ఇష్టం వచ్చిన విధంగా మాట్లాడారు
- ఒక భూత వైద్యుడు వేద మంత్రాలు చదివినట్లు ఉంది
- హత్య చేసి.. ఆ వ్యక్తి ఫొటో ఎదుటే పూజ చేసినట్లు జగన్ తీరు ఉంది
- అవనిగడ్డ పొలాల్లో పాములు వచ్చేవి గురువారం జగన్ అనే కట్ల పాము వచ్చి పవన్ పై విషం చిమ్మింది
- విశాఖపట్నంలో పవన్ ను ఎలా ఇబ్బంది పెట్టారో అందరూ చూశారు.
- విజయవాడ మీడియా సమావేశంలో జనసేనపార్టీ అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** సీఎం జగన్ ను ఈఎన్టీ స్పెషలిస్ట్‌కు చూపించాలని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన వెంకట మహేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ అవనిగడ్డలో ఇష్టం వచ్చిన విధంగా మాట్లాడారని అర్జంట్ గా ఆయన్ని ఈఎన్టీ స్పెషలిస్ట్ కి చూపించాలని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ అయినా తీసుకెళ్లాలని, పవన్ వ్యాఖ్యలు ను వక్రీకరించి జగన్మోహన్ రెడ్డి అసత్యాలు చెప్పారని, ఒక భూత వైద్యుడు వేద మంత్రాలు చదివినట్లు ఉందని, హత్య చేసి.. ఆ వ్యక్తి ఫొటో ఎదుటే పూజ చేసినట్లు జగన్ తీరు ఉందని, చెప్పేవి శ్రీరంగ నీతులు.. అన్న విధంగా జగన్ వ్యవహార శైలి కనిపిస్తుందని, వైసీపీ నాయకులు మాటలను ఎందుకు అదుపులో పెట్టలేదని, అవనిగడ్డ పొలాల్లో పాములు వచ్చేవని, గురువారం జగన్మోహన్ రెడ్డి అనే కట్ల పాము వచ్చి పవన్ పై విషం చిమ్మిందని, విశాఖపట్నం లో పవన్ ను ఎలా ఇబ్బంది పెట్టారో అందరూ చూశారని, ప్రజా స్వామ్య పరిరక్షణ కోసం చంద్రబాబు, సోము వీర్రాజు, పవన్ కళ్యాణ్ ని కలిశారని, అందుకు జగన్‌కు భయం పట్టుకుందని ఆయన వ్యాఖ్యలుతో అర్ధం అయ్యిందన్నారు. చాలా అమాయకంగా ముఖం పెట్టి జగన్ మాట్లాడారాని, వివేకానంద రెడ్డి హత్య కేసులో జగన్ పాత్ర ఉందని అర్ధం అయ్యిందని, మీ చంటి, స్వాతిముత్యం నాటకాలను ప్రజలు గుర్తించారని, నలభై నెలలుగా మీ నాయకులు బుతులు మాట్లాడితే తెలియలేద? అని మా అధినేత మాట్లాడిన తరువాత మీకు నొప్పి తెలిసినదా అని వైసిపి మహిళా నాయకులు కూడా బూతులు తిట్టే పరిస్థితిఅని, ఏపిలో తెలుగు భాషను బూతులు భాషగా మార్చిన చరిత్ర వైసీపీ దాని, పవన్ కళ్యాణ్ తల్లిని, ఆడవాళ్లను తిడితే జగన్ కి కనిపించ లేదా అని, మీ పార్టీలో కామ సూత్ర కమిటీ సభ్యులు కనిపించ లేదా అని, గోరంట్ల, గంట, అరగంట, బంతి చామంతి అంటే జగన్ రెడ్డి ఏం చేశారాని, మూడు పెళ్ళిళ్ల విషయంలో కారణాలు పవన్ అనేక సార్లు చెప్పారని, దానిని కూడా వక్రీకరించి మీ ఇష్టం వచ్చిన విధంగా మాట్లాడతారని, ఇంట్లో భార్యను బయట ముప్పై మంది స్టెఫినీలు మీకు కరెక్టా అని, తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసిన ఘనుడు జగన్ రెడ్డి అని, మహిళలపై అఘాయిత్యాలు జరిగితే జగన్ ఒక్కసారైనా స్పందించారా అని ఎద్దేవా చేశారు. మహిళల గురించి జగన్ మొసలి కన్నీరు కారుస్తారని, తల్లిదండ్రులు నిర్లక్ష్యం వల్ల ఆడపిల్లలపై రేప్ అని తానేటి వనిత వ్యాఖ్యలపై జగన్ ఎందుకు మాట్లాడలేదని, జగన్ వల్లే ఏపిలో సభ్య సమాజం తల దించుకునే పరిస్థితి అని, ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పవన్ పోరాటంమని, దస్పల్లా భూములను రస్ గుల్లా లాగా దోచుకొవడం జగన్ ఆరాటమని, దోచుకొవడం, దాచుకోవడం అంటే జగన్‌కి బాగా వినిపిస్తాయని, కష్టం వచ్చింది కనికరించు అంటే వినిపించదని, జగన్ చెవులు పోయాయి కాబట్టే.. పవన్ వ్యాఖ్యలు తప్పుగా వినిపించాయని, మీ సామాజిక వర్గాలకు పదవులు ఇచ్చి.. సామాజిక న్యాయం అంటారని, పవన్ కళ్యాణ్ పై తప్పుడు ప్రచారం చేస్తే.. తగిన బుద్ధి చెబుతామని, చెప్పు చూపించడం కాదు.. చెప్పు లను వైసీపీని ఇళ్లకి పంపిస్తాంమని, బొత్స అయినా ముందు వాళ్ల నాయకుల నోళ్లు అదుపులో పెట్టించాలని ఈ పోరాటంలో ఎంత వరకైనా ముందుకు వెళతాంమని, సిద్దారెడ్డి ఒక వీధి రౌడీ.. సిగ్గు, శరం లేని వ్యక్తి అని ముందు నియోజకవర్గంలో పరిస్థితి చూసుకోవాలన్నారు. సైగలు చేస్తే బొచ్చు కూడా ఊడదని.. మా ఆశయ సాధన కోసం సై అంటే సై అని రాష్ట్రంలో దాడులు, బూతులు, కేసులు పెట్టించిన నీచ చరిత్ర జగన్ రెడ్డిదన్నారు.

# ముఖ్యమంత్రిని మంచి ఇ.ఎన్.టి. వైద్యుడికి చూపించాలి

- ఆయనకు వినికిడి శక్తి లోపించింది
- పవన్ కళ్యాణ్ ఒకటి మాట్లాడితే.. జగన్ రెడ్డికి మరోలా వినిపిస్తోంది
- 30 మంది స్టెప్నీలు అనగానే సీఎం ఎందుకు ఉలిక్కిపడుతున్నారు
- రాసలీలలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ
- ఉత్తరాంధ్రను గంజాయి, కబ్జాలకు అడ్డాగా మార్చింది ఎ1, ఎ2లు కాదా?
- మంత్రులు భాష మార్చుకోకపోతే.. జగన్ రెడ్డికి ఇచ్చినట్లు వరంగల్ ట్రీట్మెంట్ ఇస్తాం
- జనసేన పోలిట్ బ్యూరో సభ్యులు అర్హం ఖాన్, పార్టీ నేతలు షేక్ రియాజ్, నేమూరి శంకర్ గౌడ్



**హైదరాబాదు (జనస్వరం) :** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనం కష్టాలను తెలుసుకోవాలని జనవాణి కార్యక్రమం పెడితే.. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దానిని అడ్డుకోవడం దుర్మార్గమని జనసేన పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు అర్హం ఖాన్ పేర్కొన్నారు. అసత్యాలు మాట్లాడటం, నిజాలను వక్రీకరించడం, వ్యక్తిగత దూషణకు దిగడం ఆయన నైజమని అన్నారు. గురువారం హైదరాబాద్ జనసేన కేంద్ర కార్యాలయంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి అవనిగడ్డలో చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ప్రకాశం జిల్లా ఇంఛారి షేక్ రియాజ్, పార్టీ తెలంగాణ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ "ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ని అత్యవసరంగా బాగా అనుభవం ఉన్న ఈ.ఎన్.టి. డాక్టర్ కి చూపించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విజ్ఞప్తి చేస్తున్నాం. అలాంటి డాక్టర్ హైదరాబాద్‌లో ఉన్నా బెంగళూరులో ఉన్నా పిలిపించి జగన్ చెవులు, గొంతు, నాలుక చెక్ చేయించాలి. ఇవాళ కృష్ణా జిల్లా అవనిగడ్డ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేసేలా పవన్ కళ్యాణ్ గురించి పచ్చి అబద్ధాలు మాట్లాడారు. ఆయనకు వినికిడి శక్తి లోపించి.. చెవిటితనంతో బాధపడుతున్నారు. మూడు పెళ్లిళ్లు చేసుకుంటే మంచిదని పవన్ కళ్యాణ్ చెప్పినట్లు మాట్లాడారు. పవన్ కళ్యాణ్ ఏనాడు అలా మాట్లాడలేదు. ఒక పెళ్లి చేసుకొని 30 మంది స్టెప్నీలను పెట్టుకొనే వాళ్ళ గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడగానే ముఖ్యమంత్రి గారు ఎందుకు భుజాలు తడుముకున్నారో, ఎందుకు ఉలిక్కిపడుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలి.

**- దమ్ముంటే ప్రభుత్వాన్ని రద్దు చేసి రండి.. ప్రజా తీర్పు కోరదాం**

చాలా మంది వైసీపీ నాయకులకు ఎంతమంది స్టెప్నీలు ఉన్నారో ఎవరికీ తెలియదు. ఒక మంత్రి అరగంట, పావుగంట అంటాడు. సుకన్య, సంజన పోయి ఈ మధ్య ప్రశాంతి వచ్చింది. ఉత్తరాంధ్రకు చెందిన మరో మాజీ మంత్రి గంట చాలు అంటాడు. ఇంకో ఎంపీ ఏకంగా ప్యాంటు జిప్ విప్పి చూపిస్తాడు. రాసలీలలకు వైసీపీ బ్రాండ్ అంబాసిడర్. మీలాంటి వ్యక్తులా పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడేది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో 175 సీట్లకు గానూ 175 గెలుస్తామని గొప్పలు చెప్పుకుంటున్నారు. మీకు నిజంగా దమ్ముంటే ప్రభుత్వాన్ని రద్దు చేసి ప్రజల తీర్పు కోరుదాం రండి.

**విశాఖ వెళ్లాలంటే అనుమతి కావాలా?**

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బతికే ఉందా? అసలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో ఉందా? ఎవరైనా ఉత్తరాం ధ్రాకు రావాలంటే పర్మిషన్లు తీసుకోవాలా? అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పర్యటనను అడుగడుగునా అడ్డుకున్నారు. విమానాశ్రయం వద్దకు ఆయనకు స్వాగతం చెప్పడానికి వచ్చిన జనాన్ని చూసి ఓర్వలేక జనవాణి కార్యక్రమం జరగకుండా చేశారు. ఎయిర్ పోర్టులో మంత్రులపై దాడి జరిగిందని వైసీపీ వాళ్లు మాట్లాడుతున్నారు. ప్రశాంతతకు మారుపేరైన ఉత్తరాంధ్రను గంజాయి వనంగా, కబ్జాలకు కేంద్రంగా మార్చింది ఎ1 జగన్, ఎ2 విజయసాయి రెడ్డి కాదా? మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌కి సంఘీభావం తెలపడానికి వస్తే ప్యాకేజీ అని మాట్లాడుతున్నారు. ఆయన ప్యాకేజీ తీసుకోవడానికి బ్రోక రిజం చేసింది మీయమ్మ మొగుడా? లేకపోతే తెరచాటుగా మీరే చేశారా? అనేది ఆ మాట మాట్లాడే వాడు చెప్పాలి. ఇలాంటి భాష మాట్లాడటానికి సిగ్గుపడుతున్నాం. కానీ బూతుల మంత్రులకు ఇలా మాట్లాడితేనే అర్థమవుతుందని ఇలా చెబుతున్నాం. వాళ్లు మాట్లాడే భాష చూసి వాళ్ల తల్లిదండ్రులు కూడా సిగ్గుతో తలదించుకుంటున్నారు. మీకు చేతనైతే పవన్ కళ్యాణ్ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పండి. అంతే తప్ప వ్యక్తిగత దూషణలకు దిగితే చూస్తూ ఊరుకునేది లేదు. దమ్ముంటే ఉత్తరాంధ్ర రా అని సవాల్ చేసిన గుడివాడ అమరనాథ్ అనే వ్యక్తి పవన్ కళ్యాణ్ విశాఖ రాగానే ప్రజాసందోహం చూసి దాక్కుండిపోయాడు. టైమ్, ప్లేస్ చెప్పండి అని జోగి రమేష్ ఛాలెంజ్ చేశాడు.. ఆయనకు ఒకటే చెబుతున్నాం. మీ స్థాయికి పవన్ కళ్యాణ్ అవసరం లేదు. జనసైనికుడు చాలు. ఇంకోసారి పవన్ కళ్యాణ్ జోలికి వస్తే తరిమి తరిమి కొడతాం. చెత్త పుత్రుడు జగన్ రెడ్డిగానీ, అతని పార్టీవాళ్ళు గానీ మరోసారి ఇలాంటి చెత్త వాగుడు వాగితే వాళ్ళ ఇళ్ళకి చెప్పులు పార్సిల్ పంపిస్తాం" అని అన్నారు.

**వైసీపీ వాళ్ళ ఉగాండా పెట్టుబడులు బయటకు తెస్తాం : నేమూరి శంకర్ గౌడ్**

తెలంగాణ జనసేన పార్టీ ఇంఛార్జి నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయమని వైసీపీకి అవకాశం ఇస్తే.. ఉగాండా దేశాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ఆ ప్రాంతంలో లిక్కర్ బిజినెస్ చేస్తూ కోట్లు కూడబెడుతున్నారు. ఆ వివరాలన్నీ బయటకు తెస్తాం. త్వరలోనే దీనిని ప్రజల ముందు పెడతాం. పవన్ కళ్యాణ్‌పై మంత్రులు, ఎమ్మెల్యేలు ఇష్టానుసారం మాట్లాడు తున్నారు. మీరు భాష మార్చుకోకపోతే వరంగల్ లో జగన్ ను ఎలాగైతే రాళ్లతో కొట్టి తరిమారో.. మీకు కూడా అలాంటి ట్రీట్మెంటే ఇస్తాం. ప్యాకేజీ స్టార్ అనే వెధవలకు మేము ఒకటే చెబుతున్నాం. ఆయన్ను కొనే మగాడు ఇంకా పుట్టలేదు. మా నాయకులను ప్రజల వద్దకు వెళ్ల కుండా మీరు ఎలాగైతే అడ్డుకుంటున్నారో.. మీరు హైదరా బాద్ వచ్చినప్పుడు అలానే అడ్డుకుంటామ"ని హెచ్చరించారు.

**ముఖ్యమంత్రికి అసలు బుద్ధి ఉందా? : అర్హం ఖాన్**

పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు అర్హం ఖాన్ మాట్లాడుతూ "ముఖ్యమంత్రి మనసుకు తోచినట్లు చేస్తుంటారు. పవన్ కళ్యాణ్‌ని వ్యక్తిగతంగా దూషిస్తారు. ఒక కులానికి ఆయన్ను అపాదించడం అలవాటు అయిపోయింది. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలపై అభిప్రాయ భేదాలు ఉంటే.. ప్రజాస్వామ్య పద్ధతిలో వాటిని వ్యతిరేకించండి. అంతే తప్ప ఆయన ఫలానా సామాజిక వర్గంలో జన్మించాడని ఆ వర్గం మీద విషాన్ని చిమ్మకండి. బుద్ధి ఉన్నవారెవరు ఇలా చేయరు. మీలాంటి వాళ్లను బుద్ధి ఉన్నవాళ్లు అనాలా ? లేక మూరు?లు అని సంభోదించాలో తెలియడం లేదు. మైనారిటీలందరూ పవన్ కళ్యాణ్ పక్షానే ఉన్నారు. మైనారిటీ ప్రజలందరి తరపున చెబుతున్నాము.. ఆంధ్ర ప్రదేశ్ లో మైనారిటీల సమస్యలపై న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం. ఎదుర్కొనేందుకు మీరు సిద్ధమవ్వండి. మీరు నిర్లక్ష్యం చేసిన వక్ఫ్ భూములతో పాటు, మైనారిటీల హక్కుల గురించి పోరాడే దిశగా మేమంతా సిద్ధమవుతు న్నాం. అంతేకాదు గతంలో మీరు ముస్లింల కోసం అనేక హామీలను ఇచ్చి వాటిని అమలు పరచడంలో విఫలమ య్యారు. ఈ అన్యాయాన్ని మేం సహించం. మా హక్కుల కోసం ఎంతవరకు పోరాటం చేయాలో అక్కడివరకు పోరా డుతాం .. సాధించి తీరుతాం" అన్నారు.

## పవన్ కళ్యాణ్ ఉత్తరాంధ్ర పర్యటన అడ్డుకోవడం హేయమైన చర్య

**బనగానపల్లి (జనస్వరం) :** రాష్ట్ర ప్రభుత్వం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఉత్తరాంధ్ర పర్యటన అడ్డుకోవడం హేయమైన చర్య అని జనసేన పార్టీ నాయకులు భాస్కర్ అన్నారు. సోమవారం బనగానపల్లె పట్టణంలో విలేకరుల సమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ శనివారం రాష్ట్ర మంత్రుల ఆధ్వర్యంలో నిర్వహించిన విశాఖ గర్జన సభ విఫలం అవ్వడంతో పవన్ కళ్యాణ్ ఆదివారం విశాఖపట్నంలో జనవాని కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ప్రజల నుండి ప్రజా సమస్యలపై వినతి పత్రాలు స్వీకరిస్తున్నారని తెలిసి వారి అసమర్థ పాలన ఎక్కడ బయటపడుతుందో అని సభ జరగకుండా చేశారన్నారు. పవన్ కళ్యాణ్ ఎయిర్పోర్ట్ లో దిగినప్పటి నుండి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తూ జనసేన నాయకులపై కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారన్నారు. జనవాణి కార్యక్రమం ప్రజల గొంతు అని ఆ ప్రజల గొంతు నొక్కడం ఎంతవరకు సమం జసమని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో వందల వినతులు స్వీక రించారని మిగతా పార్టీ నాయకులు ప్రజల నుండి వినతులు స్వీకరించ కూడదా అని అన్నారు. అక్టోబర్ 1 నుండి సెక్షన్ 30 అమలులో ఉన్నాయి చెప్తున్నా పోలీసులు విశాఖలో రాష్ట్ర మంత్రులు విశాఖ గర్జన సభ ఎలా నిర్వహించారని వారికి రూల్స్ వర్తించవా అని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని ఎంతో హుందాగా ఎటువంటి వ్యక్తిగత విమర్శలు చేయకు ండా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జనవాని కార్యక్రమం రాష్ట్రవ్యా ప్తంగా నిర్వహిస్తున్నాడని ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్నాడని అలాంటి సభను అడ్డుకోవడం వైసీపీ దుర్మార్గపు పాలనకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల మండల నాయకులు పృధ్వి, అవుకు మండల నాయకుడు అజిత్ రెడ్డి, జనసైనికులు సురేంద్ర, రాఘువ, షేక్షావ,లి రామకోటి తదితరులు పాల్గొన్నారు.



## ఆ ప్యాకేజీకి బ్రోకర్ నువ్వేనా..?

### జనసేన ఇంచార్జి డాక్టర్ యుగంధర్ పొన్న




**చిత్తూరు (జనస్వరం) :** కార్వేటినగరం మండల కేంద్రంలో న్యూస్ టుడే తో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కి ప్యాకేజీ తీసి ఇచ్చిన బ్రోకర్ నువ్వేనా అంటూ ఉప ముఖ్య మంత్రి నారాయణ స్వామి మీద జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రత్యేక హెూదా సాధించలేని అసమర్ధ నాయకుడివి నువ్వని, ఎప్పుడు ఏమి మాట్లాడతావో అర్థం కాలేని పరిస్థితి నీదని, క్రిస్మస్ ని రంజన్ అంటావు,రంజాన్ ని క్రిస్మస్ అంటావని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాపులకు న్యాయం జరగాలంటే పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవ్వాలి, అది ఆయన ద్వారా మాత్రమే సాధ్యం అని తెలిపారు. మానవత్వానికి మారు పేరు పవన్ కళ్యాణ్, ప్రేమకు చిహ్నం పవన్ కళ్యాణ్, వాత్సల్యానికి మరొక పేరు పవన్ కళ్యాణ్ అని ఉద్బోధించారు. వ్యక్తిగత వ్యవహారాల జోలికి ఎందుకు వెళ్తావని, నీకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు అన్న సంగతి నీకు తెలియదా, మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడా లని తెలిపారు. పెనుమూరు మండలం లో సర్వసభ్య సమావేశం జరిగితే, దానికి నీకు ఆహ్వానం లేదు, లోపలికి వెళ్ళలేని పరిస్థితి ఉందని తెలియ జేశారు. వర్గ వైషమ్యాల్లో చిక్కుకున్న నువ్వు ఎమ్మెల్యే ఎక్కువ మినిస్టర్ కి తక్కువ ఉపముఖ్య మంత్రికి పనికిరావని ఎద్దేవా చేశారు. ఈ నియోజక వర్గంలో ఎస్సీలకు ఎస్టీలకు బీసీలకు ఓసీలకు క్రిస్టియన్ మైనారిటీ మరియు ముస్లిం మైనారిటీ ప్రజలకు నువ్వు చేసిందేమీ లేదని, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి ఎన్నికల్లో నువ్వు ఓడిపోవడం ఖాయం, నిన్ను ఓడించడం తథ్యం, జనసేన జెండా ఎగరటం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు.

## అంబేద్కర్ విగ్రహానికి పోలీసు నోటీసు సమర్పించిన కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని రాష్ట్ర ప్రభుత్వం వైజాగ్ లో జనవాణి కార్యక్రమం చేయకుండా నిలువరించి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలని అక్రమంగా అరెస్ట్ చేసి, పవన్ కళ్యాణ్ గారికి పోలీసు నోటీసు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తూ నెల్లూరులో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి స్థానిక కపాడిపాలెంలోని అంబేద్కర్ విగ్రహా నికి పాలాభిషేకం చేసి, పుష్పాంజలి ఘటించి పవన్ కళ్యాణ్ గారికి అందజేసిన పోలీసు నోటీసు కాపీని అంబేద్కర్ విగ్రహానికి సమర్పించడం జరిగింది. నెల్లూ రు సిటీ నియోజకవర్గంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని 154వ రోజున 48వ డివిజన్ పొర్లుకట్ట ప్రాంతంలో జరిపిన అనంతరం సమీపంలోని కాపాడిపాలెంలో గల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారు బ్రతికుండి ఉంటే ఆయనకు కూడా ఈ దుర్మార్గ వైసీపీ పాలనలో పోలీసుల చేత నోటీసులు ఇప్పించేవారన్నారు. వైజాగ్ లో భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజాసమస్యలపై సదస్సులు, పోరాటాలు చేసుకునే హక్కుని అంబేద్కర్ రాజ్యాంగంలో మనకు కల్పించి ఉన్నారని, కానీ నేడు రాష్ట్రంలో వైసీపీ తమ సొంత అజెండాతో పోలీసులను ఉపయోగిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఈరోజు రాష్ట్రంలో రాజేస్తున్న చిచ్చు ఇప్పటితో ఆగదని, ప్రజలందరూ వీరి ఆగడాలను భరించలేక ఏకమై శ్రీలంకలో ఎలాగైతే తిరుగుబాటు చేశారో అలాంటి పరిస్థితులు కొనితెచ్చుకునే స్థితిలోకి రాష్ట్రాన్ని మార్చేస్తున్నారని కేతంరెడ్డి వినోద్ రెడ్డి దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు జనసైనికులు సిద్ధం కండి..?



**అరకు (జనస్వరం) :** వైయస్సార్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు జనసేన పార్టీ జనసైనికులు సిద్ధంకండి అని జనసేన పార్టీ అరకు నియోజకవర్గం మాజీ ఎంపిటిసి సాయిబాబా దురియా ఓ ప్రకటనల ద్వారా జన సైనికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సమస్యలతో రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం పట్టించుకునే దాఖలు కనిపించలేదని, సమస్యలు వెలికితీసి రాష్ట్ర ప్రభుత్వానికి లైవ్లో చూపిస్తూ వాటి పరిష్కారం కోసం వినతులు ద్వారా శాంతియుతంగా నిరసనలు చేస్తుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా జనసేన పార్టీ నాయకుల మీద జనసైనికులు మీద తప్పుడు కేసులు బనాయిస్తూ ఉద్యమా లను అణిచి వేసే ధోరణిగా ఓ పక్క వ్యవహరిస్తూనే, అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇలాంటి నీచమైన రాజకీయం ఈ ప్రభు త్వం చేస్తుంటే తప్పుని వేలెత్తి చూపించే జన సైనికులు మీద దమన కాండ విడిస్తుంది. ఏదేమైనప్పటికీ మన జాగ్రత్తలో మనం ఉంటూ ప్రభుత్వ కుట్రను తిప్పికొట్టేందుకు ప్రతి ఒక్కరు సిద్ధపడి ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు. కావున ప్రతి ఒక్క జనసైనికులు గ్రామాల్లో ఉన్న సమస్యలను వెలికి తీసే సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే వాటి పరిష్కారం కోసం ప్రభుత్వానికి సూచించాలని, లేనిపక్షంలో సమస్యల పరిష్కారం అయిన ంత వరకు ప్రభుత్వంతో ప్రజల పక్షాన నిలబడి పోరాడాల్సిన బాధ్యత తీసుకో వాలని తెలిపారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలలో గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఎన్టీఆర్ ఇల్లులకు నేటి వరకు ఈ ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం వలన మొండి గోడలకు పరిమితమైందని, మరణించిన కుటుంబానికి నేటి వరకు ఇన్సూరెన్స్ బీమా చెల్లించలేదని. కనీస మౌలిక సదుపాయాలు కూడా ఈ ప్రభుత్వం కల్పించలేదని తెలిపారు. ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలా క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ ఈ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తీసుకెళ్ళా ను రూపాయలు ప్రతి ఒక్కరు కదలిరావాలని.. కలిసి రావాలని.. ఐక్యమత్యం తో మనమందరం ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.

## పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రతి కార్యక్రమం గ్రామాల్లోని ప్రజల్లోకి తీసుకెళ్ళాలి



**కర్నూలు (జనస్వరం) :** జనసేన పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్క జన సైనికుడు కృషి చేయాల్సి ఉంటుందని కర్నూలు జిల్లా ఆలూరు నియోజక వర్గం జనసేన వీరమహిళ ఎరుకుల పార్వతి అన్నారు. జనసేన పార్టీకి సమదిమించిన ప్రతి కార్యక్రమం ప్రజల్లోకి తీసుకువెళ్లిల్సి ఉంటుందని ప్రతి కార్యక్రమంలో ప్రతి ఒక్క జనసేన కార్యకర్త పాల్గొనవలసి ఉంటుందని ప్రతి ఒక్క జనసేన కార్యకర్తని కలుపుకుని పనిచేస్తామని జనసేన వీరమహిళ ఎరుకుల పార్వతి అన్నారు. పవన్ కళ్యాణ్ చేస్తున్నా ప్రతి కార్యక్రమం ప్రతి గ్రామాలలో ప్రజల్లోకి తెలియజేయలని అన్నారు. వైసిపి పాలకులు నాయకులు కుల మతాలకు అతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని చెబుతున్నారు. సంక్షేమ పథకాలు వలన ప్రజలకు మేలు జరుగుతుందని ఎలా చెప్పగలరని జనసేన వీరమహిళ ఎరుకుల పార్వతి ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు వలన ఉపాధి లేని గ్రామాలలో వలసలును నివారించగలరనన్నారు. ఉన్న ఊర్లో ఉపాధి లేకపోవడంతో పొట్ట చేతపట్టుకుని ఇతర పట్టణాలకు నగరాలకు తరలిపోతున్నారు. కోసిగి ఎమ్మిగనూరు మంత్రాలయం, ఆదోని, ఆలూరు, హొళగుంద, కోడుమూరు మండలాల నుంచి తెలంగాణ బెంగళూరు, గుంటూరు, ముంబైలకు తరలివెళ్తున్నారన్నారు. అకాల వర్షాల వల్ల సరైన దిగుబడి లేక పూర్తిగా నష్టం వాటిల్లితే కూలీలతో పాటు సన్న చిన్న కారు రైతులు కూడా వలస వెళ్తున్నారు. సంక్షేమ పథకాలు వల్ల ప్రజల్లకు మేలు జరుగుతుందని ఎలా చెప్పగలరనన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు రాజకీయంలో రిజర్వేషన్లు కల్పించాలి

**బాపట్ల (జనస్వరం) :** బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకి ఉద్యోగులతో 4 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని చెప్తూ ఉన్నారు. వాటితో పాటు రాజకీయాల్లో అసెంబ్లీ పార్లమెంటు, పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పిటిసిలో వార్డు నెంబర్లలో మున్సిపాలిటీలో కూడా దివ్యాంగులకు రాజకీయాల్లో కూడా 4 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిని జనసేన పార్టీ దివ్యాంగుల జనసేన గోగన ఆదిశేషు డిమాండ్ చేశారు. కంది వెంకటరెడ్డి, గంట నాగమల్లేశ్వర రావు, దేవి రెడ్డి, శ్రీనివాసరావు, జయప్రకాష్, కుంట సూరయ్య, వీర్రాజు, కుంచాల కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చట్టానికి, న్యాయానికి వ్యతిరేకంగా పని చేస్తున్న విజయవాడ పోలీసులకు సెల్యూట్

- పశ్చిమాన జనసేనను ఎదుర్కోలేకే జనసేన నాయకులు మీద తప్పుడు కేసులు పెడుతున్న వైసీపీ
- ఒక వైసీపీ నాయకుడు ఫిర్యాదు చేస్తే జనసేన నాయకుల పై కేసులు నమోదు చేస్తారా..?
- పోలీస్ శాఖ వారు పనిచేస్తుంది చట్టానికి న్యాయానికి లోబడా లేక వైసీపీ నాయకుల ఆదేశానుసారమా నగర ప్రజలకు సమాధానం చెప్పాలి
- వైసీపీ నాయకులపై కేసులు పెట్టలేదే ?

**విజయవాడ, (జనస్వరం) :** స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్లో జనసేన పార్టీ 16 మంది కార్యకర్తలపై నమోదు చేసిన కేసులో రిమాండ్ ను తిరస్కరించి 41ఏ సీ.ఆర్.పీ.సీ జారీ చేయాలని విజయవాడ చీఫ్ మెట్రోపాలిటన్ మ్యాజిస్ట్రేట్ కోర్టు ఆదేశించింది. కోర్టు నుంచి బయటికి వచ్చిన అనంతరం జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ విలేకరులతో మాట్లాడుతూ చట్టానికి, న్యాయానికి వ్యతిరేకంగా పని చేస్తున్న విజయవాడ నగర పోలీసులకు సెల్యూట్ చేస్తున్నామని, పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం రోజున జనసేన నాయకులపై తప్పుడు కేసులు విజయవాడ పోలీసులు నమోదు చేశారని తెలిపారు.



ఏదో రకంగా జనసేన నాయకులను ఇబ్బంది పెట్టాలనే అక్రమ కేసులు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. వైసిపి నాయకులు పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను తగలబెడితే ఆపలేని పోలీసులు జనసేన నేతలు ప్రభుత్వ దిష్టిబొమ్మను తగలబెడితే తప్పుడు కేసులు పెట్టారని తెలిపారు. చిన్న కేసులకు కూడా అరెస్టులు చేశారని, ఎఫ్ఐఆర్లో ఒక ఏడాదికి మించి శిక్ష పడిని సెక్షన్లకు 41ఏ సి.ఆర్.పి.ఎస్.సి నోటీసులు జారీ చేయకుండా కావాలనే రిమాండ్ విధించాలని కోర్టు వారిని కోరారని తెలిపారు. ఇది ఎవరిని మెప్పించడానికి పోలీస్ వారు సమాధానం చెప్పాలని, దమ్ముంటే తోట సందీప్ మర్డర్ కేసులో, చెన్నుపాటి గాంధీ దాడి కేసు, అస్లాం మర్డర్ లాంటి క్రిమినల్ కేసులలో చర్యల పై విజయవాడ పోలీసులు దృష్టి పెట్టాలని, జనసేనని పశ్చిమాన ఎదుర్కోలేక వెల్లంపల్లి శ్రీనివాస్ రావు ఇలాంటి కుట్రలు కుతంత్రాలు పన్నుతున్నారని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో వెల్లంపల్లి రావుకి సీటే లేదని, ఒకవేళ సీటు ఇస్తే జనసేన పార్టీ తరఫున తను భారీ మెజార్టీతో గెలుస్తానని, జనసేన నాయకులపై అక్రమ కేసులు పెడితే న్యాయపరంగా ఎదురుకుంటామని, పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ తగలబెట్టిన వైసీపీ నాయకులపై పోలీసులు వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వారిపై ప్రైవేట్ కంప్లైంట్ దాఖలు చేసి న్యాయపోరాటం చేస్తామని, కోర్టు బోనులోకి వారిని లాగుతామన్నారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని ఈ పోరాటం ఎంతవరకైనా ముందుకు తీసుకెళ్తామన్నారు. వేంపల్లి గౌరీ శంకర్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో జనసేన పార్టీ కోసం ఎంతవరకైనా పోరాడుతామని మేము ప్రజల్లో ఉన్నవారమని అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, పవన్ కళ్యాణ్ చెప్పిన మార్గంలో ఎలాంటి పోరాటాల కైనా సిద్ధంగా ఉన్నామని ఒక సాధారణ కేసులో తెల్లవారుజామున వచ్చి అరెస్టు చేయాల్సిన అవసరం ఏమి వచ్చిందో పోలీసులు చెప్పాలని డిమాండ్ చేశారు. పశ్చిమ నియోజకవర్గంలో చాలా మంది దొంగల్ని స్వేచ్ఛగా వదిలేసిన వారు ప్రజల కోసం పోరాడుతున్న జనసేన పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం ఏ న్యాయము చెప్పాలన్నారు. ఎఫ్ఐఆర్లో అరెస్టై విడుదలైన వారు కొరగంజి వెంకటరమణ, వేంపల్లి గౌరీ శంకర్, వేవిన నాగరాజు, అమీర్ బాషా, నాగోతి.సాయి, దాసిన.జగదీష్, గూడాల దుర్గారావు, రాళ్లపూడి గోవిందరావు, పవన్ కళ్యాణ్. ఎన్, ఇజాజ్ షైక్, శ్రీను. చెవుల, సోమి.మహేష్, రాము.పొట్నూరి, శంకర్. పిల్ల, తమ్మిన.వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## జనసేనపార్టీలోకి చేరిక




**గుంటూరు, (జనస్వరం) :** గుంటూరు జిల్లా జనసేనపార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, మహిళా కోఆర్డినేటర్ పార్వతీ నాయుడు సమక్షంలో పప్పుల వరలక్ష్మి ఆధ్వర్యంలో పలువురు వీర మహిళలు నూతనంగా పార్టీలో చేరటం జరిగింది. వారందరికీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జనసేనపార్టీ రోజు రోజుకీ ప్రజల ఆదరణ పొందుతుంది అని అనటానికి ఇదే నిదర్శనం. ఈరోజు ఇలాంటి కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన పప్పుల వరలక్ష్మికి అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మా పార్టీకి వీరమహిళలే వెన్నెముకగా ఉండి పార్టీని ముందుండి నడిపించాలని ఆశిస్తున్నాను. జనసేనపార్టీ ఎలాంటి పిలుపునిచ్చిన ఆ కార్యక్రమాలను ముందుండి నడిపించే వీర మహిళలకు కూడా అభినందనలు తెలియజేస్తున్నాము. భవిష్యత్ తరాలకు మా వీరమహిళలు ఒక స్ఫూర్తిదాయకంగా ఉంటారని గర్వంగా చెప్పటంలో ఎలాంటి అతిశయోక్తి లేదని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా అడపా మాణిక్యాల రావు, నాగదాసు రామచంద్ర ప్రసాద్, కార్పొరేటర్ పద్మావతి, వీరమహిళలు పాల్గొన్నారు.

## పొర్లుకట్ట వద్ద పెన్నాకు కరకట్ట కట్టాలి
### కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని 157వ రోజున 48వ డివిజన్ పొర్లుకట్ట ప్రాంతంలో నిర్వహించారు. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజా సమస్యల అధ్యయనం చేసి అండగా ఉంటామని ప్రజలకు భరోసా కల్పిం చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 0.45 టీఎంసీల నీరు నిల్వ ఉంచగల నెల్లూరు పెన్నా బ్యారేజీ బ్యాక్ వాటర్ వల్ల పొర్లుకట్ట ప్రాంతానికి ముంపు సంభవించే అవకాశం ఉందన్నారు. ముప్పు తప్పాలంటే ఇక్కడ నది వెంబడి కరకట్ట నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. నగరంలో చిన్న రోడ్లు, కాలువలు కూడా బాగు చేయలేని స్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని, ఇక కరకట్ట గురించి ఆలోచన కూడా చేయలేని పరిస్థితి అన్నారు. రానున్నది పవనన్న ప్రభుత్వమే అని, నెల్లూరు సిటీలో ప్రజల అపూర్వ అదరణతో గెలవబోతున్నామని, ఈ ప్రాంతంలో కరకట్ట నిర్మించే బాధ్యత తమదని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నియంత పాలన నుంచి రాష్ట్రానికి త్వరలోనే విముక్తి..

**గుంటూరు (జనస్వరం) :** రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేసిందని, వైసీపీ నియంత పాలన నుంచి త్వరలోనే రాష్ట్రానికి విముక్తి లభిస్తుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కళ్యాణ్ చేసిన ప్రసంగంతో వైసీపీ నేతలకు జవజీవాలు కుంగిపోయాయనన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో జనసేన పార్టీ పెను సంచలనం కానుందన్నారు. తమని తాము సింహాలతో, పులులతో పోల్చుకునే వైసీపీ నేతలు జనసేనను చూస్తే మాత్రం దడుపు జ్వరం తెచ్చుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో ముందుకెళ్తున్న పవన్ కళ్యాణ్ నాయకత్వం రాష్ట్రానికి చారిత్రక అవసరమని బోనబోయిన శ్రీనివాస్ అన్నారు. మైనారిటీ నాయకులు షేక్ నాయబ్ కమాల్ మాట్లాడుతూ తన కుటుంబ సభ్యుల్ని ఎవరెన్ని రకాలుగా తిట్టినా సహించిన పవన్ కళ్యాణ్ తన తోటి నాయకులను, జనసైనికులను ఇబ్బంది పెడితే మాత్రం సహించలేకపోయారన్నారు. తనని నమ్మినవారి కోసం ఎక్కడికైనా పోరాటానికి సిద్ధపడే పవన్ కళ్యాణ్ లాంటి నాయకుడి నాయకత్వంలో నేను సైతం ముందుకు సాగుతున్నందుకు గర్వంగా ఉందన్నారు. రోజురోజుకీ రాష్ట్ర రాజకీయ రూపురేఖలు మరిపోనున్నాయని, రానున్న ఎన్నికల్లో జనసేనకు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా లాంటి నేతలు ముస్లిం మైనారిటీలకు ప్రాతినిధ్యం వహించడం మా కర్మ అంటూ కమాల్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం విష యంలో చర్చించటానికి ఏనాడూ ముందుకురాని మంత్రులు పవన్ కళ్యాణ్ ని విమర్శించటానికి మాత్రం పోటీ పడుతూండటం సిగ్గుచేటన్నారు. తమ పార్టీ ఎలా ముందుకెళ్ళాలో చెప్పాల్సిన అవసరం వైసీపీకి లేదని, జనసేన పార్టీ రాజకీయ ఎత్తులను చూసి వైసీపీ నేతలకు ఫ్యాన్లు తడిసిపోతున్నాయని నాయబ్ కమాల్ అన్నారు. జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఒక్క ప్రసంగం వైసీపీ నేతల రాజకీయ భవిష్యత్ ని అతలాకుతలం చేసిందన్నారు. మూడన్నరేళ్లుగా వైసీపీ ప్రజా కంటక పాలనతో ప్రజల జీవితం త్రిశంఖు స్వర్గంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర చరిత్రలోనే ఇంత అసమర్ధ క్యాబినెట్ ని చూడలేదని, మంత్రులు రబ్బర్ స్టాంపులుగా మారి జగన్ రెడ్డికి ఆడమన్నట్లు ఆడుతూ జీవచ్చవాళ్ళా బ్రతుకుతున్నారని దుయ్యబట్టారు. పవన్ కళ్యాణ్ చేసిన ఒక్క వ్యాఖ్యానికే వక్రభాష్యం చెబుతూ నీతివ్యాఖ్యలు చెబుతున్న వైసీపీ నేతలకు ఇన్నాళ్లకు సభ్యతా సంస్కారాలు గుర్తుకువచ్చాయా అని ప్రశ్నించారు. రాజకీయాల్లో హుందాతనాన్ని మరచిపోయి ప్రవర్తించే వైసీపీ నేతలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇక నుంచి ప్యాకేజీ, దత్తపుత్రుడు అంటూ పిచ్చి పిచ్చి వాగుడు వాగితే ప్రజా క్షేత్రంలో చెప్పు దెబ్బలు తప్పవని వైసీపీ నేతల్ని గాదె వెంకటేశ్వరరావు హెచ్చరించారు. వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జనసేన పార్టీ ముందుకు సాగుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం ఎంతో అవసరమని గాదె అన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, ఉపాధ్యక్షుడు అడపా మాణిక్యాలరావు, తన్నీరు గంగరాజు, దాసరి వెంకటేశ్వరరావు, నెల్లూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌ని వ్యక్తిగతంగా విమర్శించే హక్కు వైసీపీ నాయకులకు లేదు : బాల్యం రాజేష్



**అనంతపురం (జనస్వరం) :** జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ని వ్యక్తిగతంగా విమర్శించే వైసీపీ నాయకులకు అనంతపురం జిల్లా జనసేన పార్టీ జాయింట్ సెక్రటరీ బాల్యం రాజేష్ ప్రశ్నలు సంధించారు. ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ వల్లనే రాష్ట్ర అప్పు దాదాపు ఐదు లక్షల కోట్లు అయ్యిందా ? నిత్యావసరాల ధరలు పెరిగాయా ? రోడ్లు అద్వానంగా తయారయ్యాయి ? పెట్రోల్ ధరలు, విద్యుత్ బిల్లులు పెరిగాయా ? ప్రత్యేక హెూదా రాలేదు ? విభజన హామీలు నెరవేరలేదు ? పోలవరం పూర్తి కాలేదు ? రైతుల ఆత్మహత్యలు జరిగాయ్ ? రోజుకో ఉద్యోగ సంగం రోడ్డు నెక్కుతుంది ? నిజమే సార్ ఆయన వల్ల ఇంత నష్టం ఉంటే తప్పకుండా! ఆలోచన చేయాలని ప్రజల్ని కోరారు. ఆలోచన చేయాలి తప్పకుండా చేయిస్తాం మేమున్నది దేనికీ అందుకే మీలా డబ్బులు తీసుకోం మంచికోసం మా డబ్బు వృచ్చిస్తాం.. ఈ ఊక దంపుడు తప్ప ఇంకేమైనా ఉన్నాయా? మీ లాగా పవన్ కళ్యాణ్ ప్రజాధనం లూటీ చేయలేదు మూడు పెళ్ళిళ్ళ వల్ల ప్రజల కొచ్చిన కష్టం ఏమీలేదన్నారు. చట్ట ప్రకారం విడాకులు తీసుకొని పెళ్లి చేసుకున్నారు.. కోట్ల మంది ప్రజాధనం అవినీతిమయం అవుతుంది. పవన్ కళ్యాణ్ మీ పరిపాలన గురించి, పాలసీలు గురించి విమర్శలు చేస్తే వాటికి సమాధానం చెప్పగా వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడటం పద్ధతి కాదని, ప్రజలు అన్ని గమనిస్తూ ఉన్నారు.. మంత్రులు ఎమ్మెల్యేలు వ్యక్తిగత జీవితం గురించి విమర్శించే ముందు మీరు ఆత్మ విమర్శ చేసుకోవాలి. ఏ శాఖలో ఏముంటాయో కూడా తెలియని మంత్రులు ఉన్నారు. విశాఖపట్నంలో జనవాణి కార్యక్రమం జరక్కుండా అనేక ఇబ్బందులు పెట్టి అక్రమ కేసులు నమోదు చేశారు. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ అధికారం ఎక్కడ వస్తుందో అని వైసిపి నాయకులకు భయం పట్టుకుందన్నారు. పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటలను వైసీపీ వాళ్లు వక్రీకరిస్తూ ఉన్నారు. పవన్ కళ్యాణ్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వ్యక్తులకు చెప్పు చూపిస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తే కొడతా అన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా అక్రమ కేసులు పెట్టిన దాడులు చేసిన జనసేన పార్టీ గెలుపును మీరు ఆపలేరు అని తెలియజేస్తున్నామని అన్నారు.

# బుద్ధి మందం వెధవలకి ఎంత చెప్పినా అర్థం కాదు : గునుకుల కిషోర్




**నెల్లూరు (జనస్వరం ) :** బుద్ధి మందం వెధవలకి ఎంత చెప్పినా అర్థం కాదు అని మా చిన్నప్పుడు మాస్టారు నేర్పించారని, అప్పుడు అర్థం కాలేదు కానీ ఇప్పుడు వైసీపీ నాయకులను చూస్తే అర్థమవుతుందని నెల్లూరు జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ పార్టీని తన కష్టార్జితంతో నడుపుతున్నానని నా సంపాదన ఇది నా ఖర్చు ఇది అని పారదర్శకంగా బహిర్గతంగా ప్రకటించినప్పటికీ గ్రహచారం బాగా లేక మూడు పెళ్లిళ్లు చేసుకోవాల్సి వచ్చింది అని స్పష్టంగా తెలిపినా.. మొదటి మూడు పెళ్లిళ్లు ముద్దు రాజధానిలో వద్దు అని జగన్ రెడ్డి వక్రీకరించిన జగన్ రెడ్డి సిగ్గుపడాలన్నారు. జిల్లా విషయానికొస్తే మా అధ్యక్షులు మనుక్రాంత్ చెప్పినట్టు ఎక్కడ చూసినా రౌడీయిజం మానభంగాలు మాఫియా గంజాయి కేసులతో క్రైమ్ క్యాపిటల్‌గా మారిన మారింది దీనికి మా ఎమ్మెల్యే అనీలు ఏం చేస్తున్నారన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో విఫలమైందని రైతులు కన్నీరుకు సమాధానం చెప్పలేక పోయిన కాకాణీ పౌరసరఫరాల శాఖలో రైతులకు అందాల్సిన డబ్బులు దుర్వినియోగం గురించి ఏమి చేయలేరు. భూదందాలు రియల్ ఎస్టేట్ లో తలమునకలైన ప్రసన్నకుమార్‌రెడ్డి రాజకీయానికి అనర్హుడని అన్నారు. ముందుగా ఎలక్షన్లకు వెళతామని మీరు జరిపిన సర్వేల సాక్షిగా ప్రజలు మిమ్మల్ని ఛీ కొడుతున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ ఆధ్వర్యంలో ప్రజలకు జనసేన ప్రత్యామ్నాయం కానున్నారు, జనసేన జెండా ఎగర వేస్తామని అన్నారు.


# వైసీపీ నాయకులపై రాయచోటి జనసేన అసెంబ్లీ ఇన్చార్జ్ హసేన్ భాష ఫైర్




**రాయచోటి (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు విమ ర్శించే స్థాయి మీకు లేదని జనసేన రాయచోటి అసెంబ్లీ ఇన్చార్జ్ హసేన్ బాషా హెచ్చరించారు. రాయిచోటిలోని అంబేద్కర్ విగ్రహానికి జనసేన నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం స్థానిక జనసేన పార్టీ కార్యాలయం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాయచోటి అసెంబ్లీ ఇన్చార్జ్ హసేన్ బాషా మాట్లాడారు. నిజాయితీ గురించి వైసీపీ నాయకులు మాట్లాడు తుంటే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుందని అన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ చేయనంత సేవా కార్యక్రమాలు జనసేన పార్టీ చేస్తూ ఉందని ఇది చూసి అది కార వైసిపి పార్టీ నాయకులు జనసేన పార్టీపై బురద జల్లుతున్నారని అన్నారు. రాష్ట్రంలో గతంలో ఉన్న అప్పులు ఎంత ఇప్పుడున్న అప్పులు ఎంత అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామ శ్రీనివాసులు, రియాజ్, బాబ్జి, హసేన్ తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణపై దృష్టి పెట్టండి

## పవనన్న ప్రజాబాటలో జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని 158వ రోజున 48వ డివిజన్ ఉయ్యాలకాలువకట్ట ప్రాంతంలో నిర్వహించారు. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజాసమస్యల అధ్యయనం చేసి అండగా ఉంటామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు జరుగుతున్నాయని, శీతాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు సోకే అవకాశం ఎక్కువని, ఈ ప్రాంతంలో పారిశుద్ధ్య లోపం కనిపిస్తోందని, మునిసిపల్ అధికారులు దృష్టి పెట్టి దోమల నివారణ చర్యలు మొదలుపెట్టకపోతే ప్రజలకు విష జ్వరాలు ప్రబలే అవకాశాలు చాలా ఎక్కువుగా ఉన్నాయన్నారు. మునిసిపల్ అధికారులు నగర వ్యాప్తంగా ఫాగింగ్ మిషన్లు ఏర్పాటు చేయాలని, మురికి కాలువల్లో ఆయిల్ బాల్స్ వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుంటూరు జనసేనపార్టీలోకి చేరికలు

**గుంటూరు (జనస్వరం) :** గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మరియు మహిళా కోఆర్డినేటర్ పార్వతీ నాయుడుల సమక్షంలో పప్పుల వరలక్ష్మి ఆధ్వర్యంలో పలువురు వీర మహిళలు నూతనంగా పార్టీలో చేరటం జరిగింది. వారికి జనసేన కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా గాదె మాట్లాడుతూ.. మా పార్టీ రోజు రోజుకీ ప్రజల ఆదరణ పొందుతుందని అనటానికి ఇదే నిదర్శనం. ఈరోజు ఇలాంటి కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన పప్పుల వరలక్ష్మికి అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మా పార్టీకి వీర మహిళలే వెన్నెముకగా ఉండి పార్టీని ముందుండి నడిపించాలని ఆశిస్తున్నాను. మా పార్టీ ఎలాంటి పిలుపునిచ్చిన ఆ కార్యక్రమాలను ముందుండి నడిపించే వీరమహిళలకు కూడా అభినందనలు తెలియజేస్తున్నాము. భవిష్యత్ తరాలకు మా వీర మహిళలు ఒక స్ఫూర్తిదాయకంగా ఉంటారని గర్వంగా చెప్పటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులుగా అడపా మాణిక్యాల రావు, నాగదాసు రామచంద్ర ప్రసాద్, కార్పొరేటర్ పద్మావతి వీరమహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# రాష్ట్రంలో రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి, జగన్ రెడ్డి నిర్వాహకమే



**తిరుపతి (జనస్వరం) :** అవనిగడ్డలో సీఎం జగన్మోహన్ రెడ్డి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పై చేసిన వ్యాఖ్యలకు జవాబుగా తిరుపతి ప్రెస్క్లబ్లో మీడి యా సమావేశం నిర్వహించి పవన్ కళ్యాణ్ పవర్తో జగన్మోహన్ రెడ్డికి మొఖం లో కలతప్పిందని ఏపి సియం జగన్, ఎం.పి విజయసాయిరెడ్డి ఆసుపత్రిలో చూపించుకోవాలని జనసేన జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్, రాజేష్ యాదవ్, ఆకేపాటి సుభాషిని, కీర్తన తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మాటలు దెయ్యాలు, వేదాలు వల్లించినట్లు ఉంది వైకాపా ప్రజాప్రతినిధులు, నాయకులు చేసిన వ్యాఖ్యలకు గతంలో ఏ.పి.సియం జగన్ ఎందుకు అడ్డుకట్ట వేయలేకపో య్యారు, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన జగన్ అండ్ కో కు బుద్ధి చెప్పడాకే పవన్ కళ్యాణ్ అలా మాట్లాడాల్సి వచ్చింది. ఈ అవకాశాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ నేతలే కల్పించారు రాజ్యాంగ విలువల్ని తుంగలో తొక్కింది ఎవ్వరు? విష సంస్కృతికి బీజం వేసింది ఎవరు? ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కాదా..! సామాజిక న్యాయానికి అర్థం ఏమిటో.. రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలుసా. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత సామాజిక న్యాయానికి తూట్లు పొడిచారు, రాష్ట్రంలో అలజడులకు కారణం వైకాపా కాదా.? కుట్రలు, కుతం త్రాలకు పెట్టింది పేరు ఏ.పి సి.ఎం కాదా ప్రజల చెవిలో పూలు పెట్టడానికే జగన్ మోహన్ రెడ్డి అవనిగడ్డలో పర్యటించారని ముందు ఇంటగెలిచి రచ్చ గెలవమన్నారు, మరీ ముఖ్యమంత్రి జగన్ దీన్ని ఆచరిస్తున్నారా, విదేశాలకు తన భార్యతో టూర్ వెళ్ళే ముఖ్యమంత్రి జగన్, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువైన తిరుమలకు భార్యతో ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. గురువారం జరిగిన ఈ మీడియా సమావేశంలో జనసేన రాష్ట్ర, జిల్లా పట్టణ స్థాయి నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

# జనసేనపార్టీలోకి చేరికలు



**ధర్మవరం (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని, జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా ముందు ఉంటానని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ధర్మవరం జనసేన ఇంచార్జ్ చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీ లోకి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో పట్టణంలోని 27 వ వార్డ్ దుర్గ నగర్ కు చెందిన తలారి ప్రతాప్, చెడిపోతుల నారాయణస్వామి, ఎల్ఐసి ఏజెంట్ అడ్వకేట్ పామిశెట్టి వెంకటరమణ, ప్రభాకర్ చేరడం జరిగింది. ఈ సందర్భంగా జన సేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. జనసేన పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ కార్య కర్తల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన ముందు ఉంటానని వారు హామీ ఇచ్చారు, అలాగే ప్రతి కార్యకర్త జన సైనికుడిలా గా పనిచేసి జనసేన పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయి వరకు నిర్మిద్దామని పిలుపునివ్వడం జరిగింది.

# విజయనగరంలో నేను నా నియోజకవర్గం ప్రజలు - 30వ రోజు



**విజయనగరం (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనలో భాగంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు విజయ నగరం ఇంఛార్జి పాలవలస యశస్వి ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పాదయాత్ర "నేను నా నియోజకవర్గ ప్రజలు" కార్యక్రమం ఎంతో విజయవంతంగా దూసుకు వెళుతూ 30 రోజులు పూర్తయింది. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ ను రిలీజ్ చేయడం జరిగింది. జనసేన నాయకులు, వీరమహిళలు మరియు కార్యకర్తలు తోడు రాగా, విజయనగరం పైడి తల్లి అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారి ఆశీర్వాదములతో అదేరోజు పాదయాత్ర ప్రారంభించారు. ఇప్పటివరకు విజయనగరం లోని 6 డివిజన్లు, 6 గ్రామాలలో ఎంతో విజయవంతంగా పాదయాత్ర పూర్తిచేశారు. అన్ని వర్గాల ప్రజలనుంచి మద్దతు లభించింది. ప్రతీ కార్యకర్త కూడా ఎంతో ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అధికార వైసీపీ మరియు ప్రతిపక్ష టీడీపీ నాయకులు జనసేన పార్టీ కార్యకర్తలను ఎంత బెదిరించినా, చెక్కు చెదరని ఆత్మవిశ్వాసంతో, అదే ఉత్సాహంతో ప్రతి కార్యకర్త, నాయకులు మరియు వీరమహిళలు పాదయాత్రలో పాల్గొంటున్నారు.

# వైసీపీ నాయకులను ప్రజలే చెప్పులతో కొట్టే రోజులు దగ్గరలో ఉంది



**అనంతపురం (జనస్వరం) :** నేటి నుంచి పవన్ కళ్యాణ్‌ని ఎవరన్నా ప్యాకేజీ తీసుకున్నారు అన్న, మూడు పెళ్లిళ్లు అని వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కేవలం చెప్పు మాత్రమే చూపించి కొడకల్లారా అని మాట్లాడారు. అధికార మదమెక్కి నోరు అద్దు అదుపులో పెట్టుకోకుండా మాట్లాడారంటే మేము చెప్పు తీసుకొని కొడతామని హెచ్చరిస్తున్నామని అనంతపురం జిల్లా జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా అనంతపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు మంత్రి ఉషశ్రీ, రాష్ట్ర మంత్రులు గుడివాడ అమర్నాథ్, అంబటి రాంబాబు, మాజీ మంత్రులు కన్నబాబు, పేర్ని నేని, నోరు అద్దు అదుపు లేకుండా మాట్లాడుతున్న తదితర వైఎస్ఆర్సిపి మంత్రులు ఎమ్మెల్యేలు మీకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే స్థాయి మీకు లేదు, మీకు చాతనైతే దమ్ము ధైర్యం ఉంటే పవన్ కళ్యాణ్ ప్యాకేజీ తీసుకున్నాడని నిరూపించి మీ మగతనం నిరూపించుకోండి లేదంటే నోరు మూసుకొని ఉండండన్నారు. మీకు చాతనైతే ఇంకా ఒకటిన్నర సంవత్సరం టైం ఉంది అభివృద్ధి చేసి చూపించండి, మూడు రాజధానులు నిర్మించి చూపించండి ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకోవాలని వట్టి మాటలు మాట్లాడొద్దని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మురళి, తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

# మహాప్రభో ఈ రోడ్డుని పట్టించుకోండి

### జనసేన నాయకులు బాబీ



**రాజోలు (జనస్వరం) :** రాజోలు నియోజకవర్గం, మలికిపురంలో ప్రధాన రహ దారి రోజు వేలాదిమంది ప్రయాణం చేసే ప్రధాన రహదారి వలన ప్రాణాలు పోతున్నా పట్టించుకోవట్లేదాని జనసేన నాయకులు బాబీ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ గుంతలు తప్ప రోడ్డు లేని పరిస్థితి.. రాజోలు నుంచి అంతర్వేదికి వస్తున్నటువంటి ఆర్టీసీ బస్సు ఈ గుంతల వల్ల మలికి పురం మెయిన్ రోడ్ లో బస్సు టైరు ఉడి పడిపోవడం జరిగిందన్నారు. అదృష్టం కొద్దీ ప్రయాణికులు ఎవరికీ ఏమీకాలేదు.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికార పార్టీ నాయకులు స్పందించి రోడ్డు వేయించవల్సిందిగా కోరుతున్నామన్నారు. జనసేన పార్టీ తరఫున దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకుల మీద వ్యక్తిగత విమర్శలు చేయడం తప్ప అభివృద్ధి చేసిన దాఖలాలు ఎక్కడా లేవు దానికి నిదర్శనమే ఈ రోడ్డు.. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు కల్లు తెరవండి అభివృద్ధి మీద దృష్టి పెట్టండని కోరారు.

# కనకమయ్య పేటలో తాగునీటి సదుపాయం కల్పించండి

### ఆమదాలవలస జనసేన నాయకులు



**ఆమదాలవలస, (జనస్వరం) :** ఆమదాలవలస నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కొత్తకోట నాగేంద్ర, కోరుకొండ మల్లేశ్వరరావు, అంపిలి విక్రమ్ (ఎంపీటీసీ) కార్యకర్తల ఆధ్వర్యంలో కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశీస్సు లతో జనంతో జనసేన కార్యక్రమంలో భాగంగా 26వ రోజు సరుబుజ్జిలి మండలం, కనకమయ్య పేట గ్రామములో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రధాన సమస్య త్రాగు నీరు సదుపాయం లేక పక్క ఊరు నుంచి తెచ్చుకుని తాగే దౌర్భాగ్య పరిస్థితిలో గ్రామ ప్రజలందరూ ఉన్నారుని, ఈ ఒక్క సమస్య వాళ్లకి తీర్చగలిగితే చాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని తెలిపారు. ఈ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు జనసేన పోరాటం చేస్తుందని గ్రామ ప్రజలకు భరోసా కల్పించడం జరిగింది. అలాగే ప్రతి ఇంటింటికి వెళ్లి జనసేన సిద్ధాంతాలను తెలియజేయడం జరిగింది. ప్రతి ఒక్కరి జీవితాలు బాగుండాలని, యువత అందరకి కూడా జాబులు రావాలి, మన రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో జనసేనపార్టీని ఆదరించి గాజు గ్లాస్ గుర్తుకి ఓటు వేసి, జనసేన పార్టీని గెలిపించవలసిందిగా ప్రతి ఒక్కరిని పేరుపేరునా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు సైరుగాపు సంతోష నాయుడు, జగదీష్, మామిడి సాయి, కిరణ్, కోమల్, మోహన్, ప్రదీప్, జనసేన కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరినీ పేరు పేరునా ధన్యవాదాములు తెలియజేసుకుంటున్నామని తెలిపారు.

# నెల్లూరును ఒక క్రైమ్ క్యాపిటల్ గా మార్చారు : చెన్నారెడ్డి మనుక్రాంత్



**నెల్లూరు (జనస్వరం) :** జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ అధ్యక్షతన జనసేన పార్టీ జిల్లా కార్యాలయం, హరి నగర్ నందు ప్రెస్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ మాట్లాడుతూ.. నెల్లూరులో ఎప్పుడు చూడని విధంగా దోపిడీలు, దాడులు, దౌర్జన్యాలు, హత్యలు ఎక్కువయ్యాయి. మహిళలకు కూడా రక్షణ లేకుండా పోతుంది. నెల్లూరులో ఉండే ప్రజలంతా సంతోషంగా ఉండాలి, హుందాగా ఉండాలి అని అనుకుంటే వైసీపీ పాలన వచ్చినప్పటి నుండి ఎక్కడ చూసినా క్రైమ్ పెరిగిపోయింది. నెల్లూరు లో ఎప్పుడు ఏం జరుగుతుందో అని ప్రజలు భయపడుతున్నారు. వైసీపీ వాళ్లకు ఓటేసిన వాళ్లంతా ఈ రోజు నెత్తి నోరు కొట్టుకుంటున్నారు. ఆడపిల్లకు రక్షణ లేదు, నిన్న మొన్న కూడా మహిళల మీద దాడులు జరిగాయి, మానభంగాలు కూడా ఎక్కువ అయ్యాయి. ఇసుక దోపిడీలు, లిక్కర్ మాఫియా, గ్రావెల్ దోపిడీలు ఇలా చెప్పుకుంటూ పోతే నెల్లూరులో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయి. పోలీసు వ్యవస్థను కూడా నాశనం చేశారు. ప్రజల్లో అటు ప్రభుత్వం మీద ఇటు పోలీసు వ్యవస్థ మీద నమ్మకం కోల్పోతున్నారు. వైసీపీ వాళ్లు ప్రజావేదిక కూల్చడం దగ్గర నుండి మొన్న వైజాగ్ లో జనవాని కార్యక్రమానికి పవన్ కళ్యాణ్‌కి సృష్టించిన ఇబ్బందుల వరకు ఎన్నో అక్రమాలు, ఎన్నో అన్యాయాలు చేశారు. మొన్న వైజాగ్‌లో ఒక యుద్ధ వాతావరణం తలపించే విధంగా వాళ్ళే సీన్ క్రియేట్ చేసి ఒక పార్టీ అధ్యక్షుడు అయినటువంటి పవన్ కళ్యాణ్‌ని ప్రజలు తమ సమస్యలు తెలియజేయాలని జనవాణి అనే కార్యక్రమం పెడితే కనీసం అవి పవన్ కళ్యాణ్ దగ్గరికి చేరకుండా పవన్ కళ్యాణ్‌ని అడ్డుకు న్నారు. ఇలాంటి రాక్షస పాలనలో మనందరం బ్రతుకుతున్నామంటే చాలా బాధాకరంగా ఉంది. ముఖ్యంగా నెల్లూరు సిటీలో అనిల్ కి అసలు సిగ్గు ఉందా అని అడుగుతున్నా, నీకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజల సమస్యలను గాలికి వదిలేసి ఏదేదో మాట్లాడుతున్నావు. మీకు నిజంగా ధైర్యం ఉంటే , మీకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజల మీద గౌరవం ఉంటే వాళ్ల సమస్యలు తీర్చాలని మీకు ఉంటే మీరు జగన్మోహన్ రెడ్డి గారిని నిలదీయండి. నిత్యావసరాల వస్తువుల ధరలు ఎందుకు పెరిగిపోయాయి, ఎటు చూసినా రోడ్లన్నీ గుంతలు అయిపోయాయి, పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగిపోయాయి. అలాగే చెత్త పన్ను, నీటి పన్ను ,ఇంటి పన్ను ఆ పన్ను అని చెప్పి ప్రజల పళ్లు రాలగొడుతున్నారు. ఉద్యోగస్తులకు జీతాలు సరిగా వేయటం లేదు. యువకులకు ఉపాధి అవకాశాలు లేవు ,సిపిఎస్ రద్దు చేస్తానని చెప్పి మాటిచ్చి మాట తప్పారు, మద్యపాన నిషేధం లో మాట తప్పారు ,రైతులకు గిట్టుబాటు ధరల గురించి మాట తప్పారు, ఇలా ఎన్నికల ముందు చేసిన ఎన్నో వాగ్దానంలో మాట తప్పి ప్రజల సమస్యలను గాలికొదిలేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, పట్టణ అధ్యక్షుడు సుజయ్ బాబు, ఉపాధ్యక్షులు బద్దిపూడి సుధీర్, కృష్ణా పెన్న మహిళా కన్వీనర్ కోలా విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శి ఆలియా, షబ్బీర్, కంథర్, సుజాత, అలేఖ్, హరి నెల్లూరు సిటీ కమిటీ సభ్యులు, డివిజన్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం దగ్గర గోరంట్ల జనసేన నాయకులు మౌన పోరాటం



**గోరంట్ల, (జనస్వరం) :** శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల పట్టణంలో నిన్నటి రోజున పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మని గోరంట్ల మండలం వైసిపి నాయకులు దగ్ధం చేయడంతో దానికి నిరసనగా అంబేద్కర్ విగ్రహం దగ్గర గోరంట్ల జనసేన నాయకులు మౌన పోరాటం చేశారు. జనసేన నాయకులు మాట్లాడుతూ దిష్టిబొమ్మలు కాల్చే దాని మీద ఉన్న శ్రద్ధ గోరంట్ల అభివృద్ధిపై చూపండి అని సూచించారు. చిత్రావతి నదిపై వంతెన నిర్మించి ఆరు నెలలు కూడా పూర్తి కాగానే బ్రిడ్జి మీద గుంతలమయం కావడం మొదటిగా ఆ గుంతలు పూడ్చండని హితవు పలికారు. అలాగే హిందూపురం కదిరి ప్రధాన రహదారి కసిరెడ్డిపల్లి పెద్దవంకలో బ్రిడ్జి చిన్నదిగా ఉండటం వల్ల వర్షానికి వరద నీరు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురయ్యారని వైసిపి నాయకులు వాటిపై దృష్టి పెట్టి కొత్త బ్రిడ్జి ఏర్పాటుకై పోరాడాలని అలా చేయకుండా నీతి నిజాయితీ గల జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం, ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని పవన్ కళ్యాణ్ ప్యాకేజీ తీసుకున్నారని మీరు నిరూపించగలరా? అని ప్రశ్నించారు. మీరు నిరూపిస్తే జనసేనపార్టీ వదిలేసి మేమంతా వైసీపీ పార్టీలో కొనసాగుతామని వారు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్, మండల నాయకుడు సంతోష్,కార్యక్రమల జిల్లా కమిటీ సభ్యుడు పొగతోట వెంకటేష్, ఐటీ పెనుకొండ నియోజకవర్గ కో ఆర్డినేటర్ యోగనందరెడ్డి, వీర మహిళ కావేరి, మండల నాయకులు నాగేష్, నాగేంద్ర, మల్లికార్జున,నరేశ్, తిరుపాల్, వెలమద్ది శ్రీనివాస్, గంగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు తీర్చాలి

### జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి హరీష్

**ఆచంట (జనస్వరం) :** మండలంలో నీ గుమ్మలురు గ్రామంలో గ్రామ సభ స్థానిక పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ సోనియా రాణి అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి రావి హరీష్ బాబు పలు సమస్యలు సభ దృష్టికి తీసుకెళ్లారు. గత పది రోజులుగా కురుసిన వర్షాలకు వార్డుల్లో నీరు నిలిచి పోయి దోమలు పేరుకు పోయి ప్రజలు జ్వరాల బారిన పడ్డారని కనీసం పంచాయితీ వారు పారిశుధ్య పనులు చేపట్టలేదు అని సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలకు కులాయిల ద్వారా ఇచ్చే మంచి నీరు సరిగ్గా శుద్ధి చేయకుండా ఇవ్వండం లేదని ఆయన అన్నారు. ఈ సమస్యలను త్వరతగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



# వైసీపీ పంచలకు ఊడిగం చేసేది ఎవరో అందరికి తెలుసు : తాతంశెట్టి నాగేంద్ర

**కడప (జనస్వరం) :** జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పదిమంది బలిజలు నీ పక్కన కూర్చో పెట్టుకుని ప్రెస్ మీట్ ఇవ్వలేని మీరు రాష్ట్ర కాపులంతా వైసీపీ వెంట అనడం పెద్ద జోకు అని ఏద్దేవా చేశారు. అసలు ఉపసర్పంచ్ తోటశివ సాయి కాపు, బలిజల నాయకుడు ఎప్పుడయ్యాడు.. ఏ బలిజ వాడికి సహాయ పడ్డాడు. తనస్థాయి ఉప సర్పంచ్ మాత్రమే అని గుర్తుంచుకోవాలని.. పవన్ కళ్యాణ్ అనే పేరును కుడా ఉచ్చరించడానికి కుడా పనికి రాని మీకు పేదల మనిషి పవన్ కళ్యాణ్‌కి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది అని గుర్తుంచుకొంటే మంచిదన్నారు. పవన్ కళ్యాణ్ పౌళ్ళు ఆయన దగ్గరే ఉంది.. మీ వళ్ళు రోజు ఎక్కడెక్కడ ఉందో చెప్పడానికి సంస్కారం అడ్డొస్తోంది.. పవన్ ప్రసంగంలో చాలా స్పష్టంగా చెప్పారు.. నన్ను వ్యక్తి గతంగా ప్రతిరోజు మాట్లాడే వాళ్ళకే ఈ చెప్పుదెబ్బ అని మరి మీరెందుకు మాట్లాడుచున్నారు.. మీరు కుడా ఆకోవలో చేరడానికి మీరెవరి డైరెక్షన్‌లో పనిచేస్తున్నారు. మీ నాయకుడు ఇస్తానన్న సంవత్సరానికి 2వేలు కోట్లు అంటే ఇప్పటికి దాదాపు 7వేల కోట్లు ఏ కలుగులోకి దూరాయి అని ప్రశ్నించే దమ్ము మీ బానిస జీవితాలకు ఉందా అని ప్రశ్నించారు. ధైర్యమంటే ఒంటరిగా పోటీ చేయమంటున్నారు.. పోటీ చేయడానికి ధైర్యము ఎందుకు? మీకూధైర్యం ఉంటే పులివెందుల వదిలి మీరు విమర్శలు చేస్తున్న గాజువాక, భీమవరం లో మీ అధ్యక్షిడిని మా నాయకుడిపై నిలబడి గెలవమనండి.. ఒక్క కేసు కుడా లేకుండా క్లియర్ చేసుకుని పోటీ చేసే సత్తా ఉందా? మీకు ముద్రగడ పద్మనాభం మీద అంత ప్రేమ వచ్చింది ఏంటి అమాంతంగా.. ఆయన పిలుపు అందుకుని రైల్వే కోడూరు శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహం దగ్గర పళ్లెం గరిటలతో వాయించి నిరసన తెలియ చేసాము.. అప్పుడు తమరు ఎక్కడ ఉన్నారు? నిజాయితీగా రాజకీయాలు చేయమన్నారు.. నిజాయితీ అంటే ఏంటి? మీరు నిజాయితీ అంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుంది. పంచాయతి నాన్ అప్రూవల్ ముసుగులో 14 శాతం ట్యాక్స్ వసూలు చేసి 3 నుంచి 4 శాతం పంచాయతికి మిగిలిన 10 శాతం మీ జోబులోకి అంటే ఒక ప్లాటు(ఇంటికి) 30 నుంచి 60 వేలు నొక్కెయ్యడమే నిజాయితీ ఐతే ఆర్టీఐ యాక్టు ద్వారా ఇది ఎంత నిజాయితీనో మేము కనుక్కుంటామని అన్నారు. పవన్ కళ్యాణ్‌ని పిచ్చి కుక్కతో పోల్చిన మిమ్మల్ని.. పంచాయతి స్వీపర్స్ కంటే ముందే వచ్చి చెత్తలో కలబెట్టే ఊరపందులు అనుకోవచ్చా అన్నారు. ఈ కార్యక్రమంలో జోగినేని మణి, పగడాల వెంకటేష్, గంధం శెట్టి దినకర్ బాబు, ముద్దపోలు సభపతి, కనుపర్తి శంకరయ్య, నగిరిపాటి మహేష్, మాదాసు నరసింహ, పగడాల శివ శంకర్, ఉత్తరాది శివ కుమార్, ఆలం రమేష్, శ్రీకారపు ప్రకాష్, సవరం సాయి, జడల సురేష్ కుమార్, అంకిశెట్టి మణి, దాసరి వీరేంద్ర, కొక్కంటి మహేష్, దరిసా బాలాజీ, పగడాల మణి ప్రసాద్, హరి తదితరులు పాల్గొన్నారు.

# "జేపీస్పీ గ్లోబల్ టీం"తో జగ్గంపేట ఇంచార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్రతో జూమ్ కాల్ సమావేశం

**అమరావతి, (జనస్వరం) :** జేపీస్పీ గ్లోబల్ టీం సభ్యులు సురేష్ వరికూటి అధ్యక్షతన వివిధ దేశాల ఎన్ఆర్ఐ జనసైనికులతో జూమ్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జనసేనపార్టీ జగ్గంపేట ఇంచార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ వివిధ దేశాల జనసైనికులతో జూమ్ సమావేశం కావడం చాలా ఆనందంగా ఉన్నారు. అన్ని దేశాల జనసైనికులను ఒక తాటిమీదకు తీసుకురావడానికి కృషి చేస్తున్న జేపీస్పీ గ్లోబల్ టీమ్ సభ్యులకు కృతజ్ఞతలు చేశారు. ఇలా అన్ని దేశాల వారు ఐక్యమత్యంగా ఉండటం వల్ల జనసేనపార్టీ ఐక్యతను సూచిస్తుందన్నారు. ఆయన టీమ్ సభ్యులతో మాట్లాడుతూ "జనం కోసం జనసేన" కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకూ 327 వరోజు విజయవంతంగా "జనసేన వనరక్షణ" ద్వారా నియోజకవర్గం మొత్తం లక్షల నిమ్మ, దానిమ్మ మొక్కలు వితరణ చేశామని చెప్పారు. జనసేన పార్టీ 7 సిద్ధాంతాలలో ఒకటైన పర్యావరణ పరిరక్షణ దిశగా ప్రజలలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఇప్పటి దాకా ఎన్ఆర్ఐ, జనసైనికుల సహాయంతో "జనసేన తోడు – నీడ" అనే కార్యక్రమం ద్వారా 14 మంది కుటుంబాలకు ఇల్లు కట్టించామని గుర్తు చేశారు. యువతకు విజ్ఞానాన్ని అందించడానికి మొబైల్ లైబ్రరీలు ఏర్పాటు చేసి గ్రామ




గ్రామాన వాటిని అందుబాటులో ఉండేలా కృషి చేస్తున్నామన్నారు. "జనం కోసం జనసేన" కార్యక్రమం కోసం ప్రతిరోజూ గ్రామాల్లో జనసైనికుల ఇంటి వద్దే బస చేస్తూ పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తూనన్నారు. గతంలో 18 సంవత్సరాలుగా సర్పంచ్ గా చేసిన అనుభవం ఉండటం వల్ల గ్రామాల్లో పంచాయితీ అభివృద్ధి పనులను, ప్రభుత్వం చేయాల్సిన పనులను ప్రశ్నిస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే వెంగయమ్మపురంలో ఉపాధి పనుల్లో జరిగిన అవకతవకలు నిగ్గు తేల్చాలని ఏడురోజులుగా నిరాహారదీక్ష చేసి ప్రభుత్వ అధికారులను కదిలించి ఆ అవినీతిపై నిగ్గు తేల్చేలా పోరాటం చేశామని గుర్తు చేశారు. అచ్యుతాపురం గ్రామం మధ్య నుండి ఐఓసిఎల్ కేంద్రానికి విద్యుత్ సర ఫరా కోసం చేపట్టిన విద్యుత్ టవర్ లైన్ నిర్మాణాన్ని వ్యతి రేకిస్తూ నేను, నా భార్య నిరాహార దీక్ష చేయడం వల్ల, స్థానిక ప్రజలు మాకు మద్దతు తెలపడంతో ఆ సమస్యను అధికారులకు తెలియజేయడం ద్వారా సమస్యకు పరిష్కా రం కోసం కృషి చేశామన్నారు. మనం నిత్యం ప్రజల్లో ఉండటం వల్ల మన మీద ప్రజలకు నమ్మకం, భరోసా కలగడమే కాకుండా వచ్చే ఎన్నికల్లో మనకు అండగా ఉం టారనే ఆశాభావంతో క్షేత్ర స్థాయిలో నిరంతరం పని చేస్తున్నామన్నారు. ఎన్నికల నెల రోజుల ముందు ప్రజల్లోకి వెళ్తే మనల్ని ఎవరూ గుర్తించరన్నారు. గ్రామాల్లో తిరుగు తున్నపుడు ప్రజలు చెప్పే బాధలు వర్ణనాతీతమని, వారి సమస్యలకు తదితర అధికారులకు తెలియజేసి సమస్యకు పరిష్కారం చూపిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా చూసి నా వైసీపీ దౌర్జన్యాలు, ఆగడాలు, ఆకృత్యాలు ఎక్కువ అయ్యాయన్నారు. వైసీపీ నాయకులను గద్దె దింపే రోజు లు దగ్గర ఉన్నాయని అన్నారు. రానున్న రోజుల్లో గ్రామా ల్లో రాత్రి పగలు తిరుగుతూ, అలాగే ఎన్నికల్లో ఒక బాండ్ పేపర్ మీద మాకున్న ఆస్తులను ప్రకటించి ఎమ్మెల్యే అయి నా కూడా ఎలాంటి ఆస్తులు సంపాదించనని ప్రజలకు వివరిస్తానన్నారు. ఇపుడు ఎలా ప్రజల్లో ఎలా తిరుగుతు న్నానో, వచ్చే ఎన్నికల్లో గెలిచినా, ఓడినా ప్రజల్లోనే తిరుగుతూ ప్రజల సమస్యలపై తిరుగుతానన్నారు. వచ్చే ఎన్నికల్లో డబ్బు, మద్యం పంచకుండా ప్రజల్ని ఓట్లు అడిగే హక్కు మన జనసేనపార్టీ తరుపున ప్రజల్ని కోరుతామని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో ఇప్పటి దాకా మండల కమిటీలు, గ్రామ కమిటీలు వేశామని, అనధికా రికంగా యూత్, స్టూడెంట్ లాంటి అనుబంధ టీంలను కూడా ఏర్పాటు చేశామన్నారు. వివిధ నియోజకవర్గ ఎన్ఆర్ఐ జనసైనికులు తమ సందేహాలను పాఠంశెట్టి సూర్యచంద్రని అడగ్గా వారికి ఓపికతో సమాధానాలు ఇచ్చారు. అలాగే వారి నుండి సూచనలు, సలహాలు తీసుకొని వాటిని అమలుపరిచేలా కృషి చేస్తానన్నారు.

## టెక్కలి జనసేన కార్యాలయంపై వైసీపీ దాడిని తీవ్రంగా ఖండించిన వీరఘట్టం జనసేన నాయకులు

వీరఘట్టం, (జనస్వరం) : మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం వీరఘట్టం మండలం జనసేనపార్టీ ఆధ్వర్యంలో గిరిసేన జనసేన %--% జనం వద్దకు జనసేన కార్యక్రమంలో భాగంగా 28వ రోజు గ్రామాల్లో జనసేన నాయకులు పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెక్కలి జనసేన కార్యాలయంపై వైసీపీ దాడిని తీవ్రంగా ఖండించడం జరిగింది. జనసేన జానీ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంపై వైసీపీ పార్టీకి చెందిన దువ్వాడ శ్రీనివాస్, వాడి తొత్తులు దాడికి పాల్పడిన విధానం చూస్తే ఆ పార్టీ నేతలు దౌర్జన్యాలు ప్రజలందరికీ అర్థమవుతున్నాయి. ఈ కాలంలో ఇలాంటి దాడులు ఎంత మాత్రం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు అని అలానే ప్రస్తుతం రాజకీయాలు గురించి యువత తెలుసుకుని ఎలాంటి అధికారం లేకుండా ప్రజలకు, కౌలు రైతులుకి 30 కోట్ల రూపాయిలు పంచిన పవన్ కళ్యాణ్ అలాంటి నాయకులకి ప్రజలు అందరూ అండగా ఉండాలి అని జనసేన జానీ అన్నారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ మత్స పుండరీకం మాట్లాడుతూ రాష్ట్రములో వైస్సార్సీపీ నాయకులు మైండ్ గేమ్ ఆడుతున్నారు. రాజధానులు పేరిట రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో అలజడులు సృష్టిస్తున్నారు. మూడున్నర ఏళ్ల పాలనలో ఏమి సాధించారు. అసెంబ్లీలో మెజార్టీ ఉంది, ప్రభుత్వంలో ఉండి కూడా విశాఖ గర్జన, మంత్రులు యాత్రలు ఎందుకు? ధర్మాన ప్రసాద్ మంత్రి పదవికి రాజీనామా పేరుతో నాటకాలు ఆడుతున్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి రాష్ట్రంలో ఆదరణ పెరుగుతున్న%శీ%దున అది చూసి వైస్సార్సీపీ ఓర్వలేకపోతుంది. రాబోయే ఎన్నికల్లో వైస్సార్సీపీ ఓటమి తధ్యం అందుకే చిత్ర విచిత్రమైన నాటకాలు ప్రదర్శిస్తున్నారు. టెక్కలి జనసేన కార్యాలయంపై దాడికి పాల్పడిన వైస్సార్సీపీ గుండాలను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కర్నెనా సాయిపవన్ మాట్లాడుతూ వైసీపీ మంత్రులు పవన్ కళ్యాణ్ పెళ్లిళ్లు గురించి వ్యక్తిగత జీవితాలు గురించి తరువాత మాట్లాడుదురు గానీ ముందు రోడ్లు వేయండి అని, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని వైస్సార్సీపీ ప్రభుత్వానికి చురకలు అంటించారు.

## జనసేన టెక్కలి నియోజకవర్గ కార్యాలయంపై దాడిని ఖండించిన పేడాడ రామ్మోహన్ రావు




**ఆముదాలవలస (జనస్వరం) :** టెక్కలి నియోజకవర్గ కార్యాలయంపై దాడిని ఖండిస్తూ టెక్కలి ఇన్చార్జి కనితి కిరణ్ కుమార్‌ని కలిసి సంఘీభావం తెలియజేసిన ఆముదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యాలయాలపై దాడిని హేయమైన చర్యగా అభివర్ణించారు అలాగే రాజకీయంగా విమర్శలు సహజమేనని కానీ పవన్ కళ్యాణ్ మీద వ్యక్తిగత విమర్శలు అలాగే జనసేన నాయకులు పై భౌతిక దాడులు సరికాదని అన్నారు. అధికార పార్టీ తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్‌తో పాటు శ్రీకాకుళం జిల్లా నాయకులు కార్యకర్తలు జనసైనికులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులపై కేతంరెడ్డి వినోద్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు

**నెల్లూరు సిటీ (జనస్వరం) :** జనసేన పార్టీ కార్యాలయంలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన పరిణామాల్లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పలువురు వైసీపీ మంత్రులు, నాయకులపై తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు వదులుతూ విమర్శించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవస్థ దెబ్బతింటోందని, నాయకుల మాటలు ఇలా ఉంటాయా అని తెగ బాధపడిపోతూ ఆళ్లగడ్డలో సీఎం జగన్ మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్‌ని విమర్శించడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. తమ పార్టీలో ఉండే నాయకుల పరమ పవిత్రమైన మాటలను ప్రతి రోజూ వింటున్న సీఎం జగన్‌కి పవన్ కళ్యాణ్ మాటలు అంత బాధ తెప్పించాయా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బహుశా సీఎం జగన్ ఈ మూడేళ్ళలో వారి మంత్రులు, నాయకులు ఇలా ఉన్నారేమో అని అనుకుంటున్నారేమో అని పలు ఉదాహరణలు వివరించారు. మాజీమంత్రి కొడాలి నాని గురించి చెప్తూ ఇప్పటి కార్పొరేట్ చదువుల్లో పిల్లలకు తెలుగు సరిగ్గా నేర్పట్లేదని, కనుక రాష్ట్రంలో ఎందరో తల్లిదండ్రులు వారి పిల్లలకు కొడాలి నాని మాటల వీడియోలు చూపిస్తూ స్పష్టమైన తెలుగుని నేర్పిస్తున్నారన్నారు. ఈ రకంగా కొడాలి నాని రాష్ట్రంలో ఎందరికో ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారన్నారు. మహాత్మా పేర్ని నాని అని తెల్పుతూ బీసీ కులాల అభ్యున్నతి కోసం ఎంతో పాటు పడిన జ్యోతిరావు ఫులే గారిని మనం మహాత్మా జ్యోతిరావు ఫులే అని గౌరవించుకున్నామన్నారు. అదేవిధంగా ఈ రోజు రాష్ట్రంలో నిరంతరం కాపు కులస్థుల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న పేర్ని నాని గారికి మహాత్మా అనే బిరుదు ఇచ్చి గౌరవించాలని ఇప్పటికే కాపు కులం వారందరూ రాష్ట్ర వ్యాప్తంగా తమ గళాన్ని బలంగా వినిపిస్తూ ధర్నాలు చేస్తున్నారన్నారు.

మంత్రి గుడివాడ అమర్నాథ్ గారి దెబ్బకి వైజాగ్ లో పూలమాలలు దొరకట్లేదు అని చెప్తూ మంత్రి పదవి చేపట్టిన 4 నెలల్లోనే 40 ఐటీ కంపెనీలను వైజాగ్‌కి తెచ్చి 4 లక్షల మందికి పైగా ఉద్యోగాలు కల్పించిన ఘనత గుడివాడ అమర్నాథ్ గారిదన్నారు. మొన్న వైజాగ్ కి తమ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వస్తే ఎయిర్ పోర్ట్ మొత్తం నిర్మానుష్యంగా ఉందని, ఏంటా అని ఆరా తీస్తే మంత్రి గుడివాడ తెచ్చిన కంపెనీల ముందు యువత క్యూ కట్టి ఉన్నారన్నారు. తమ అధ్యక్షుల వారికి పూలమాల కుడా జనసైనికులకు వైజాగ్ మార్కెట్ లో దొరకలేదని, కారణం ఏంటంటే రోజుకి 10వేలకు మందికి పైగా యువత పూలమాలలు కొని ఉద్యోగం వచ్చిన ఆనందంలో గుడివాడకు వేస్తున్నారని అన్నారు. చరిత్ర పుటల్లో చేరాల్సిన గొప్ప మహిళమూర్తి మంత్రి రోజక్క అని అంటూ ఈ రోజు రాష్ట్రంలో కూతుర్లు కలిగిన ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలకు అసలు మహిళ అంటే ఎలా ఉండాలి, ఎలాంటి పలుకులు పలకాలి, ఎలాంటి హావభావాలు వ్యక్తపరచాలి అనేందుకు నిలువెత్తు నిదర్శనంగా మంత్రి రోజక్క ని చూపిస్తున్నారన్నారు. ఈరోజు రాష్ట్రంలో అనేకప్రాంతాల్లో రోజక్క చరిత్రని ఒక ఝాన్సీలక్ష్మీ, రుద్రమదేవి వంటి వారి చరిత్రలాగా పుస్తకాల్లో చేర్చాలనే డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి అంటే గొప్ప విషయమే కదా అని అన్నారు. మంత్రి విడదల రజిని గురించి చెప్తూ హైదరాబాద్ లోని బీడు భూముల్లో మొక్కలు పెంచి వాటిని అమెరికాలో వృక్షాలుగా ఎలా తీర్చిదిద్దాలో మన మంత్రి విడదల రజిని నుండి నేడు ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఒక్క యువతీ యువకులు స్ఫూర్తి పొందుతున్నారన్నారు.

మహిళల్లో అభ్యుదయం నింపే గొప్ప సంఘ సంస్కర్త మన మంత్రి అంబటి రాంబాబు అని చెప్తూ మహిళల్ని ఎలా అభ్యుదయపథంలో నడపాలో, అరగంటలో వారిలోని అంధకారాన్ని పోగొట్టి వారి జీవితాల్లో వెలుగులు ఎలా నింపాలో అనే ప్రాజెక్టు ని విజయవంతంగా రూపకల్పన చేసిన మన మంత్రి అంబటి రాంబాబు నేడు ప్రపంచంలోని ఎందరో సంఘ సంస్కర్తలకు ఆదర్శనీయం అని అన్నారు. ఆరో ఎక్కం సృష్టికర్త మా బ్రో అనిల్ అని అంటూ ప్రపంచ మేధావులకు కూడా అంతుపట్టని ఆరో ఎక్కాన్ని అవలీలగా కనుక్కున్న అపర మేధావి మా బ్రో అనిల్ కుమార్ యాదవ్ అని అన్నారు. ఆరు ఒకట్ల ఆరు నుండి ఆరు ఇరవైలు నూట ఇరవై. ఆరు యాభైలు మూడొందలు అంటూ ప్రపంచ చరిత్రకు గొప్ప సూత్రాలను అందించిన గొప్ప సృష్టికర్త మా బ్రో అనిల్ అని అన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గురించి చెప్తూ శ్రీకాళహస్తిలో ప్రముఖమైన దేవాలయాల్లో ఒకటి ఆ శ్రీకళహస్తీశ్వర దేవస్థానం అయితే మరొకటి మా ఎమ్మెల్యే బియ్యం రెడ్డి నిర్మించిన జగన్ రెడ్డి దేవస్థానం అని అన్నారు. వీరు బెంగళూరులో కూర్చుని స్వరపరచిన సాహో జగనన్న, జగన్ మామయ్య పాటలు నేడు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ఫేమస్ అని, పిల్లలతో ఆయన వేసే డ్యాన్స్ స్టెప్పులు ఇంకా ఫేమస్ అని అన్నారు. అందుకే ప్రతి రోజు ఆయన ఇంటి ముందు ఏ.ఆర్.రెహ్మాన్, లారెన్స్ వంటి మ్యూజిక్, డ్యాన్స్ డైరెక్టర్లు నిరంతరం క్యూ కట్టి ఉంటారన్నారు. రాష్ట్ర రీల్ స్టార్ ఎంపీ మార్గాని భరత్ అని అంటూ నేడు రాష్ట్రంలో మెగాస్టార్, పవర్ స్టార్, సూపర్ స్టార్, మెగా పవర్ స్టార్, స్టైలిష్ స్టార్, ఐకాన్ స్టార్ ల కంటే గొప్ప స్టార్ గా ఎదిగిన కుసుమం మన రీల్ స్టార్ మార్గాని భరత్ అని అన్నారు. ఎంతో మంది పిల్లలకు, యువతీయువకులకు ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్, యూట్యూబ్ లలో రీల్స్ ఎలా తీయాలనే దానిపై నిరంతరం తర్ఫీదుని ఇస్తూ ఫాలోవర్లను పెంచుతూ, కేకులు కోసి తినిపిస్తూ వారు యువతని అభివృద్ధిపథంలోకి తీసుకొస్తున్న తీరు అందరికీ ఆదర్శప్రాయం అని అన్నారు. ఇంతటి గొప్ప గొప్ప వ్యక్తుల నుండి నిరంతరం స్ఫూర్తి పొందే మాటలను వినే సీఎం జగన్ మోహన్ రెడ్డికి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటలు బాధ కల్గించడంలో ఆశ్చర్యం లేదని కేతంరెడ్డి వినోద్ రెడ్డి అన్నారు.

ఈరోజు పవన్ కళ్యాణ్‌కి కులాన్ని అపాదించే ప్రయత్నం వైసీపీ వారు చేస్తున్నారని అసలు పవన్ కళ్యాణ్ అన్ని కులాలకు సామాజిక న్యాయం చేస్తారు అనే దానికి తానే ప్రత్యక్ష ఉదాహరణ అని కేతంరెడ్డి అన్నారు. రెడ్డిల ప్రాధాన్యత ఎక్కువుగా ఉండే నెల్లూరు సిటీ నియోజకవర్గంలో 2019 ఎన్నికల్లో ఏ ఒక్క పార్టీ కూడా ఒక్క రెడ్డి అభ్యర్థికి సీటు ఇవ్వలేదని, ఆఖరికి ఇండిపెండెంట్ లు కూడా రెడ్డిలు లేకుండా చేసి అణగదొక్కారని, కానీ పవన్ కళ్యాణ్ ఇక్కడి సామాజిక పరిస్థితులు గుర్తించి రెడ్డి సామాజికవర్గానికి చెందిన తనకు అవకాశం ఇచ్చారని, పోటీ చేసిన మొత్తం 13 మంది అభ్యర్థుల్లో తాను ఒక్కడినే రెడ్డిని అని అన్నారు. పవన్ కళ్యాణ్ నీతి, నిజాయితీ ముందు ఎవ్వరూ పనికిరారని, పవన్ కళ్యాణ్‌పై అనవసర ప్రేలాపనలు ఎవరు చేసినా చూస్తూ ఊరుకోమని కేతంరెడ్డి వినోద్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో .. కాకు మురళి రెడ్డి, హేమంత్ రాయల్, కార్తిక్, జీవన్, జఫర్, కుక్క ప్రభాకర్, సాయి, వినయ్, చిన్న.. వీరమహిళలు.. శిరీష రెడ్డి, స్రవంతి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.